# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక:81 గురువారం 11 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# మణిపూర్‌లో తొలగిన ఉద్రిక్త పరిస్థితులు

**ఇంఫాల్**



హింసతో అట్టుడికిన మణిపూర్‌లో నెమ్మదిగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. నిత్యావసరాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఇళ్లను వీడి బయటకు వస్తున్నారు.ఇవాళ ఉదయం కొన్ని గంటల పాటు కర్ఫ్యూ సడలించారు..కర్ఫ్యూ సడలింపుతో ప్రజలు నిత్యావసరాల కోసం మార్కెట్‌కు క్యూ కట్టారు..ఇంఫాల్‌లోని ఆల్ వుమెన్ మార్కెట్లో రద్దీగా ఉంది..మహిళా మార్కెట్‌కు మహిళా సీఆర్పీఎఫ్ సిబ్బందితో భద్రత పెట్టారు..మరోవైపు మార్కెట్లో ఆయుధ దుకాణాల బోర్డులను తొలగించారు అధికారులు..ఘర్షణలు చోటుచేసుకున్న సమయంలో ఆయుధ దుకాణాలను లూఠీ చేశారు ఆందోళనకారులు.. ఆపై ఇంఫాల్ తంగల్ బజార్‌లోనూ ఆయుధాలు లూటీ చేసే ప్రయత్నం చేశారు అల్లరిమూకను అడ్డుకున్నారు పోలీసులు, భద్రతా సిబ్బంది. ఇంఫాల్‌లో మహిళా మార్కెట్ నుంచి మరింత సమాచారం మా ప్రతినిధి మహాత్మ అందిస్తారు. ఇవాళ ఉదయం 5 గంటల నుంచి 11 వరకు కర్ఫ్యూ సడలించారు..ఇప్పుడు మళ్లీ కర్ఫ్యూ మొదలైంది..అ తర్వాత డ్రోన్‌లు, హెలికాప్టర్లు నిశిత పర్యవేక్షణ జరుపుతున్నాయి.వివిధ ప్రాంతాల్లో ఆర్మీ, అస్సాం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించాయి. చుర్‌చందాపూర్ సహా మిగతా 7 జిల్లాల్లో ఇప్పటికీ ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది..వేల సంఖ్యలో రెండు తెగల ప్రజలను తరలిస్తున్నారు భద్రతా బలగాలు..దాడుల్లో సర్వం కోల్పోయిన అనేక మంది గిరిజనులు బిక్కుబిక్కుమంటున్నారు. కమ్యూనిటీ హాళు,, తాత్కాలిక షెల్టర్లలో వారు భయంతో జీవిస్తున్నారు. మణిపూర్‌లో విస్తరించిన హింసలో ఇప్పటివరకు 60 మంది

02



# లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం

**1200 కి.మీ మైలురాయి**

**శిలాఫలకం ఆవిష్కరణ**

**మూడు గ్రామాల సర్పంచులతో**

**మాటా మంతి**

**ఏపీ తెలంగాణ మధ్య రోడ్డు**

**నిర్మించాలని వినతి**

**95వ రోజుకు చేరిన యువ గళం**

**పాదయాత్ర**

**నందికొట్కూర్ :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల జిల్లా ముఖద్వారం అయినా నందికొట్కూర్ నియోజవర్గంలోని బ్రాహ్మణ కొట్టుకూర్ బుధవారం 95వ రోజు ప్రవేశించడంతో తెదేపా కార్యకర్తలు నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని లోకేష్ కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. పాదయాత్రలో

02



## నేడు సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నం పర్యటన

**అమరావతి**

ముఖ్యమంత్రి గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 3.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి 3.50 గంటలకు పీఎం పాలెం వైఎస్సార్ స్టేడియంకు చేరుకుంటారు, అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4.50 గంటలకు ఆరిలోవ అపోలో ఆస్పత్రికి చేరుకుని, అపోలో కేన్సర్ ఆస్పత్రిని ప్రారంభిస్తారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం అక్కడి నుంచి బయలుదేరి 5.50 గంటలకు బీచ్ రోడ్డుకు చేరుకుంటారు, అక్కడ వీఎంఆర్డీఏ అభివృద్ధి చేసిన సీ హారియర్ యుద్ధ విమాన మ్యూజియంను ప్రారంభిస్తారు. దీంతోపాటు అక్కడి నుంచే రామ్నగర్లోని వీఎంఆర్డీఏ కాంప్లెక్స్, ఎంవీపీలోని ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ప్రారంభించనున్నారు. అనంతరం ఎండాడలోని కాపు భవనం, భీమిలిలోని ఫిష్ ల్యాండింగ్ సెంటర్కు

02

# మళ్లీ కృష్ణా జలాల వివాదం

**సగం వాటా కావాల్సిందేనంటున్న తెలంగాణ**

**హైదరాబాద్**

కృష్ణా జలాల పంపకం విషయం తేల్చడానికి కృష్ణాబోర్డు సమావేశం జరగనుంది. అయితే తెలంగాణ తమ విధానాన్ని ముందుగానే ప్రకటించింది. గతంలోలా కాదని కృష్ణా జలాల్లో సగం వాటా కావాల్సిందేనని పట్టుబడుతోంది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ స్పష్టమైనప ?రకటన చేశారు. గత జూన్ నుంచి ప్రారంభమైన నీటి సంవత్సరం ఈ నెలాఖరుతో ముగిసిపోనుంది. నీటి సంవత్సరం అంతా రెండు రాష్ట్రాల మధ్యన



02



## స్థానిక పరిమిత దశకు రాబోతున్న కోవిడ్

**హైదరాబాద్ :**

కోవిడ్-19 ఇక ఎంత మాత్రం అంతర్జాతీయ స్థాయిలో ఆందోళన చెందవలసిన అత్యవసర ప్రజారోగ్య సమస్య కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది. దీంతో ఈ

02

## కాంగ్రెస్, జేడీఎస్ మధ్య పొత్తు కుదరదు

**బెంగళూరు:**

కర్ణాటక శాసన సభ ఎన్నికల పోలింగ్ చురుగ్గా జరుగుతోంది. బీజేపీ, కాంగ్రెస్, జేడీఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. కింగ్‌మేకర్ స్థానాన్ని పదిలపరచుకోవడం కోసం జేడీఎస్ ప్రయత్నిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక శాఖ అధ్యక్షుడు డీకే శివ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్, జేడీఎస్ మధ్య పొత్తు కుదిరే అవకాశాలు ఉన్నాయా? అని అడిగినపుడు, అలాంటి అవకాశాలేవీ లేవన్నారు. కాంగ్రెస్ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత



సిద్ధరామయ్య తాను పోటీ చేస్తున్న వరుణ నియోజకవర్గంలో ఓ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఓ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తనకు ఓటర్ల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. తనకు

02

# తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల

**పదో తరగతిలో 86.6 శాతం**

**ఉత్తీర్ణత**

**బాలికల ఉత్తీర్ణత శాతం**

**88.53..బాలుర ఉత్తీర్ణత శాతం**

**84.68**

**ఒక్క విద్యార్థి కూడా పాస్ కాని**

**పాఠశాలలు 25**

**99 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో**

**నిర్మల్ జిల్లా**

**59.46 శాతం ఉత్తీర్ణతతో**



02

ప్రజాతపన prajathapana.com

# మణిపూర్‌లో తొలగిన ఉద్రిక్త పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

మరణించారు, వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. గత రెండు రోజులుగా ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. సడలించింది ఈ జిల్లాల్లో ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురచంద్‌పూర్ , జిరిబామ్ ఉన్నాయి. ఇక్కడ ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూ సడలించింది. మంగళవారం ఈ ప్రాంతాల్లో నాలుగు గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. చురచంద్‌పూర్‌కు చెందిన ఇద్దరు,సరిహద్దు ప్రాంతమైన మోరే నుంచి చిక్కుకుపోయిన 500 మందిని మంగళవారం ఇంఫాల్‌కు తరలించారు. హింసాత్మక ప్రాంతాల నుంచి 4000 మందిని సురక్షిత శిబిరాలకు తరలించారు. ఇక్కడ ప్రజలకు సాధారణ ఆరోగ్య వైద్య, మానసిక సంప్రదింపుల సౌకర్యం కూడా ఇవ్వబడుతుంది. 26,000 మందిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించగా, వారిలో ఎక్కువ మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారు. హింసాత్మక ప్రాంతాల నుంచి 4000 మందిని సురక్షిత శిబిరాలకు తరలించారు. ఇక్కడ ప్రజలకు సాధారణ ఆరోగ్య వైద్య, మానసిక సంప్రదింపుల సౌకర్యం కూడా ఇవ్వబడుతుంది. 26,000 మందిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించగా, వారిలో ఎక్కువ మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారు.

# లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం

(మొదటిపేజీ తరువాయి)

యువకులు ,మహిళలతో నారా లోకేష్ మాటామంతి చేస్తూ కార్యకర్తలు యువకులు అభిమానులకు ఒకవైపు అభివాదం చేస్తూ మరో వైపు చేయి కలుపుతూ ముందుకు సాగుతున్నారు. తెదేపా ప్రభుత్వ హాయంలో గ్రామీణ ప్రాంతాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి ప్రజలకు త్రాగునీటిని అందించేందుకై చేపట్టిన ఎన్టీఆర్ సుజులా స్రవంతి పథకాన్ని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిర్వీర్యం చేసిందని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో నిర్మించినటువంటి మినరల్ వాటర్ ట్యాంక్ దగ్గర నిర్వీరంగా ఉండడంతో అందరికి చూపిస్తూ సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం దారి పొడవునా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వడ్డెమాను గ్రామానికి చేరుకోగా మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొనేటమ్మ పల్లె క్రాస్ వద్ద , ముగ్గురు సర్పంచులతో ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో ప్రజలకు సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని వాపోయారు. కేంద్రం పంచాయతీలకు కేటాయించిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వాహా చేసిందని వారు లోకేష్ కి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కోనేటమ్మ పల్లె ,వడ్డెమాన్ సర్పంచులు పోతుల దామోదర్ రెడ్డి ,రామచంద్రుడు మాట్లాడుతూ ఏపీ తెలంగాణ రాష్ట్రాల మధ్య కోళ్ల బాపురం నుండి అల్లంపూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే రెండు గ్రామాల రైతులకు హంద్రీనీవా తూముల నుండి ప్రత్యేక పంట కాలువలు ఏర్పాటు చేసి రైతుల భూములకు సాగునీరు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వడ్డేమాన్ నుండి నందికొట్కూరు కు ప్రత్యేక బిటి రహదారిని ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర ముందుకు సాగుతూ అల్లూరు గ్రామం చేరుకోగానే భాజా భజంత్రీలతో గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన గొల్ల కురవలు సాంబశివుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ కు కంబడి ,గొర్రె పిల్లను బహుమతిగా ఇచ్చారు. తెదేపా ప్రభుత్వం హాయంలో అల్లూరు గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లను చూపిస్తూ శిలాఫలకం వద్ద లోకేష్ సెల్ఫీ తీసుకొని జరిగింది. అల్లూరు గ్రామంలో నూతన వధూవరులను లోకేష్ ఆశీర్వదించారు. లోకేష్ ను చూడడానికి వచ్చిన వృద్ధ మహిళల తో మాట్లాడుతూ అవ్వ బాగున్నారా అంటూ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ పక్కనే ఉన్న దివ్యాంగ బాలికను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అల్లూరు గ్రామంలోకి 1200 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న యువ గళం పాదయాత్ర మైలురాయిని పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రానున్న మన ప్రభుత్వంలో నందికొట్కూరు నియోజవర్గం అల్లూరు వద్ద 22 వేల ఎకరాలకు సాగు 60 వేల మందికి త్రాగునీరు అందించే మిడుతూరు ఎత్తిపోతల నిర్మాణానికి సంకల్పిస్తూ శిలాఫలకం వేశారు. పాదయాత్రలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కొల్లు రవీంద్ర ,ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, ఆళ్లగడ్డ తెదేపా నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, నంద్యాల టిడిపి అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, పార్లమెంట్ తెదేపా ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయ సూర్య, తెదేపా నాయకులు బండి జయరాజ్, టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, తెదేపా మండల నాయకుడు పోతుల రఘురామిరెడ్డి, తెదేపా కార్యకర్తలు పాల బాబులు , యాగంటి, సాంబశివుడు, గని, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపన చేయనున్నారు. అక్కడి నుంచి 6.15 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొంటారు, అనంతరం రాత్రి 7 గంటలకు తిరుగు ప్రయాణమై 8.20 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# మళ్లీ కృష్ణా జలాల వివాదం

(మొదటిపేజీ తరువాయి)

వివాదాలతోనే గడిచిపోయింది. తిరిగి జూన్ నుంచి కొత్త నీటి సంవత్సరం ప్రారంభం కాబోతోంది. కనీసం ఈసారైన కృష్ణానదీజలాల వినియోగంలో తెలంగాణ, అంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్యన పరస్పర ఆమోదయోగ్యమైన నీటి ఒప్పందాలు కుదురుతాయని ఈ సారి కూడా అనిపించడం లేదు. కృష్ణానదీయాజమాన్య బోర్డు జూన్ నుంచి ప్రారంభమయ్యే వాటర్ ఇయర్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణానదీ జలాల వినియోగంపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు బుధవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసింది. జలసౌధలో జరగనున్న ఈ సమావేశంలో కృష్ణానదీజలాల వినియోగంతోపాటు, రూల్‌కర్వ్‌పై కూడా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా ఉన్న శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నుంచి తాగునీటికి, సాగునీటికి నీటి కేటాయింపులు, జలవిద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రాధాన్యతలు కూడా చర్చకు రానున్నాయి. బచావత్ ట్రిబ్యునల్ కృష్ణానదీజలాల్లో మహారాష్ట్ర, కర్ణాటక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటిని కేటాయిస్తూ తీర్పునిచ్చింది. బచావత్ చేసిన ఆవార్డు మేరకు ఉమ్మడి ఏపికి 811టిఎంసీల నీటి కేటాయింపులు జరిగాయి. 2014లో జరిగిన ఏపి పునర్విభజనచట్టం మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటంతో నీటి కేటాయింపులు ప్రధాన అంశాలుగా మారాయి. రెండు రాష్ట్రాల మధ్యన 201516లో తాత్కాలిక ఒప్పందం ప్రకారం కృష్ణానదీజలాల వినియోగంలో ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్యన 66:34 నిష్పత్తిలో నీటికేటాయింపులు కుదుర్చుకున్నాయి. బచావత్ చేసిన 811టీఎంసీల నీటి కేటాయింపుల్లో తెలంగాణకు 299టిఎంసీలు, ఏపికి 512టింసీలు వినియోగించుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందమే ఇప్పటివరకూ కొనసాగుతూ వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో నీటి అవసరాలు పెరగటంతో తాత్కాలిక ఒప్పదం కొనసాగింపు ఇక కుదరదని తెలంగాణ రా?రష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమల్లోకి వచ్చే వరకూ కృష్ణానదీజలాల్లో సమాన వాటా నీటికి పట్టుబట్టింది. ఇప్పుడు సమావశంలో కూడా అదే అడుగుతామని తెలంగాణ స్పష్టం చేసింది. గతంలో జరిగిన కృష్ణా బోర్డు సమావేశాల్లోనూ ఇదే అంశాన్ని పదే పదే ప్రస్తావించింది. బుధవారం జరగబోయే బోర్డు సమావేశంలో 50:50 నీటివాటాలే ప్రధాన చర్చనీయాంశంగా మారనుంది. రాజకీయాలు ప్రజల కోసం మీరు వాడుకున్న స్టీల్ ప్లాంట్ కన్నా నీటి సమస్య విస్తృతమైనదని ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజలాల విషయంలో ఏపీకి మద్దతుగా నిలబడి మీ నిజాయితీని నిరూపించుకోవాలని కేసీఆర్, కేటీఆర్‌లకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా కోసం మెడ తెగ్గోసుకుంటాం అన్నట్లుగా స్టీల్ ప్లాంట్ విషయంలో హడావుడి చేసిన జేడీ లక్ష్మినారాయణ ఏపీ బీఆర్ఎస్ నేతలు కృష్ణా జలాల విషయంలో ఆ పట్టుదల చూపించగలరా అని ప్రశ్నించారు. దిగువ రాష్ట్రమైన ఏపీ న్యాయమైన నీటి కేటాయింపులపై మద్దతుగా మాట్లాడాలన్నారు.

# తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల

**హైదరాబాద్**

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్?సీఈఆర్?టీ కార్యాలయంలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పదో తరగతి ఫలితాలను విడుదుల చేశారు. గత నెల 3 నుంచి 13 వరకు జరిగిన పరీక్షలకు 2 లక్షల 49 వేల 747 బాలురు.. 2 లక్షల 44 వేల 873 మంది బాలికలు కలిపి మొత్తం 4 లక్షల 94 వేల 620 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 4.91 లక్షలు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 4.19 లక్షలు. 2,793 పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత. ప్రైవేటుగా పరీక్షలు రాసిన విద్యార్థులు 7,492. ప్రైవేటుగా రాసిన వారిలో 44.51 శాతం ఉత్తీర్ణతజూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలుఅడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపు గడువు ఈ నెల 26

# టీడీపీ ఎమ్మెల్యే భర్త, మామలకు బెయిల్ - చిట్ ఫండ్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు !



**కాకినాడ**

జగజ్జనని చిట్ ఫండ్ కేసులో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,. ఆయన తనయుడు వాసులకు ఏపీ హైకోర్టు బుధవారంనాడు బెయిల్ మంజూరు చేసింది. జగజ్జనని చిట్ ఫండ్ కేసులో వీరిద్దరిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జగజ్జనని చిట్ ఫండ్ కేసులో ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ఆదిరెడ్డి అప్పారావు, ఆయన తనయుడు వాసులను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఆదిరెడ్డి అప్పారావు, ఆయన కొడుకు వాసులు బెయిల్ కోసం ఈ నెల 3వ తేదీన ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు విన్నది. బుధవారం ఏపీ హైకోర్టు తీర్పును వెల్లడించింది. చిట్ ఫండ్ చట్టం ఈ కేసుకు వర్తించదని అప్పారావు తరపు న్యాయవాదులు వాదించారు. డిపాజిట్ దారుల పిర్యాదు లేకుండానే కేసు నమోదు చేశారని వారు గుర్తు చేశారు అయితే ఈ వాదనను సీఐడీ తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత అప్పారావుకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆదిరెడ్డి వాసు భార్య, టిడిపి ఎంపి కింజరపు రామ్మోహన్ నాయుడు సోదరి భవానీ రాజమండ్రి ఎమ్మెల్యేగా ఉన్నారు. దీంతో రాజకీయ కక్షతోనే ఆదిరెడ్డి అప్పారావు, వాసులను అరెస్ట్ చేశారని టీడీపీ ఆరోపించింది. గత వారంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. సెంట్రల్ జైలులో ఉన్న ఆదిరెడ్డి అప్పారావు, ఆయన తనయుడు వాసులను చంద్రబాబు పరామర్శించారు. అనంతరం ఆదిరెడ్డి అప్పారావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ సర్కార్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని చంద్రబాబు ఆరోపించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పార్టీ మారాలని రాజమండ్రి ఎమ్మెల్యే భవానీపై వైసీపీ నాయయత్వం ఒత్తిడి తెచ్చిందని చంద్రబాబు ఆరోపించారు. పార్టీ మారనందుకే ఆదిరెడ్డి అప్పారావు కుటుంబం నడుపుతున్న చిట్ ఫండ్ విషయమై కేసులు నమోదు చేసిందని టీడీపీ నేతలు ఆరోపించారు.

# మెడికల్ కాలేజీ హెచ్‌వోడీ, క్లౌడ్ ఇంజినీర్, డెంటిస్ట్‌కు ఉగ్ర సంబంధాలు

**హైదరాబాద్**

మధ్యప్రదేశ్ ఏటీఎస్, తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్ లో ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్న 16 మందిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు. మరొకరు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ జాయింట్ ఆపరేషన్ లో 16 మందిలో 11 మంది మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ కు చెందిన వారు కాగా.. మిగతా ఐదుగురు హైదరాబాద్ కు చెందిన వారిగా గుర్తించారు. తాజాగా వారి వివరాలను పోలీసు అధికారులు వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఓ మెడికల్ కాలేజీ హెచ్ఓడీ మహ్మద్ సలీమ్, ఓ పేరుపొందిన ఎంఎన్సీ కంపెనీలో క్లౌడ్ ఇంజినీర్ గా పనిచేస్తున్న అబ్దుల్ రెహ్మాన్, పాతబస్తీలో డెంటిస్ట్ గా పని చేస్తున్న షేక్ జునైద్ లను అరెస్టు చేశారు. రోజు వారీ కూలీలు మహ్మద్ అబ్బాస్, హమీద్ లను పోలీసులు అరెస్టు చేశారు. మరో రోజు వారి కూలీ మహ్మద్ సల్మాన్ పరారీ ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. పట్టుబడిన వారికి హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థతో సంబంధాలు ఉన్నాయని నిఘా సంస్థలు గుర్తించాయి. అరెస్టైన వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లు, కత్తులు, అలాగే ఇస్లామిక్ జిహాదీ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ పోలీసులకు అందిన స్పష్టమైన సమాచారంతో ఈ దాడులు జరిగినట్లుగా తెలుస్తోంది. కొంత కాలంగా వీరు కొన్ని ఉగ్రవాద సంస్థల వ్యవహారాలపై ఆకర్షితులై.. ఆయా సంస్థల్లో చేరాలన్న పట్టుదలతో గ్రూపుగా ఏర్పడి హైదరాబాద్ నుంచి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా అనుమనిస్తున్నారు. గతంలో ఇలాగే హైదరాబాద్ నుంచి కొంత మంది సిరియా వెళ్లి ఐసిస్‌లో చేరే ప్రయత్నాలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. కొంత మందిని యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, ఎన్ఐఏ వంటి సంస్థలు పట్టుకున్నాయి. ఆ తర్వాత అంతర్జాతీయంగా ఐసిస్‌తో పాటుఇతర ఉగ్రవాద సంస్థలు బలహీన పడ్డాయి. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి కూడా ఇలాంటి వార్తలు తగ్గిపోయాయి. హఠాత్తుగా ఇప్పుడు ఏకంగా పదహారు మందిని అరెస్ట్ చేయడం కలకలం రేపుతోంది. గత ఏడాది ఏప్రిల్‌లో ఐసిస్ ఉగ్రవాద సంస్థ సానుభూతి పరుడిని అరెస్ట్ చేశారు. పాతబస్తీకి చెందిన సులేమాన్ అనే ఐసిస్ సానుభూతిపరుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఐసిస్ కు మద్దతుగా, ఐసిస్ భావజాలాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాడు. సులేమాన్ పేరుతో 20 సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఐపీ అడ్రస్ ఆధారంగా పోలీసులు సులేమాన్ ను అరెస్ట్ చేశారు. దేశంలో ఐసిస్ కదలికల్ని నాలుగు రోజుల క్రితం గుర్తించాయి భద్రతా బలగాలు. ఈనేపథ్యంలో హైదరాబాద్ లో సానుభూతిపరుడిని అరెస్ట్ చేయడం సంచలనం కలిగించింది. టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఐసిస్ కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. అమెరికాకు వ్యతిరేఖంగా ఐసిస్ తరుపున యుద్ధం చేయాలంటూ.. కామెంట్స్ పెడుతున్నాడు. అతన్ని అరెస్ట్ చేసిన తర్వాత ఇంకా దేశంలో ఐసిస్ మాడ్యూల్స్ ఉన్నాయన్న అనుమానంతో ప్రత్యేకంగా నిఘా పెట్టారు.

# స్థానిక పరిమిత దశకు రాబోతున్న కోవిడ్

(మొదటిపేజీ తరువాయి)

వ్యాధి స్థానిక పరిమిత స్థాయికి చేరినట్లు త్వరలో వర్గీకరించే అవకాశం కనిపిస్తోంది. ఓ ప్రదేశానికి లేదా ప్రాంతానికి పరిమితమై, ప్రభావం చూపే వ్యాధిని ఆంగ్లంలో ఎండెమిక్ అని అంటారు. ఈ వ్యాధి ధోరణి దేశవ్యాప్తంగా నిలకడగా ఉంది. వంటి సబ్ వేరియెంట్లు వ్యాపించే వేగం రేటు ఎక్కువగానే కనిపించింది. అయితే వీటివల్ల సంక్రమించే వ్యాధి తీవ్రత చాలా తక్కువగా ఉంది. తెలంగాణా ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ, 2023 మొదటి త్రైమాసికంలో ఎండెమిక్ స్టేజ్ చివరి దశను మనం చూస్తున్నామని చెప్పారు. ఇది త్వరలోనే ఎండెమిక్ అవుతుందని ఈ వైరస్ సైకిల్‌ను బట్టి తెలుస్తోందన్నారు. మన దేశంలోని కొన్ని ప్రాంతాల్లో కోవిడ్-19 ఇన్ఫెక్షన్లు ఉంటాయని తెలిపారు.

**డబ్ల్యూహెచ్‌ఓ ఎమర్జెన్సీ కమిటీ ప్రకటన**

“కోవిడ్-19 వ్యాధి ఇప్పుడు కొనసాగుతున్న ఆరోగ్య సమస్య, అయితే ఇది పబ్లిక్ ఎమర్జెన్సీ పరిస్థితి కాదు” అని 15వ ఇంటర్నేషనల్ హెల్త్ రెగ్యులేషన్స్ ఎమర్జెన్సీ కమిటీ సమావేశం తెలిపింది. నిఘాను కొనసాగించాలని, టీకాకరణ ద్వారా రక్షణ కల్పించాలని, ఈ వ్యాధిని సరైన రీతిలో క్లినికల్ మేనేజ్‌మెంట్ చేయాలని, పరిశోధనలకు మద్దతివ్వాలని ప్రపంచ దేశాలను కోరింది.

వ్యూహ రచనకేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన కోవిడ్-19 టాస్క్ ఫోర్స్ ఈ వ్యాధి స్థానిక పరిమిత దశకు చేరినట్లు ప్రకటించడానికి ఓ వ్యూహాన్ని రచించేందుకు ప్రయత్నిస్తోంది. కోవిడ్-19 ఓ మహమ్మారి అని 2020 మార్చిలో ప్రకటించారు. రెండు వారాల్లోనే 13 రెట్ల కేసులు నమోదయ్యాయి. 2023 మే 10నాటికి దేశంలో కోవిడ్ యాక్టివ్ కేసులు 22,742 ఉన్నాయి.

# పెళ్లి చేసుకుంటామని రూ.26 లక్షలకు టోకరా

**హైదరాబాద్**

ఇద్దరు కూతుళ్ల వివాహం కోసం వెబ్ సైట్లో పోస్టు పెట్టిన ఓ వృద్ధ తండ్రిని సైబర్ నేరగాళ్లు మోసగించి రూ. 26 లక్షలు కాజేశారు. హైదరాబాద్ కు చెందిన రిటైర్డ్ ఉద్యోగికి ఇద్దరు కుమార్తెలు. వారికి పెళ్లిళ్లు చేయాలని ఇటీవల ఆయన వారి సామాజిక వర్గానికి చెందిన ఓ వెబ్ సైట్ లో ఆ ఇద్దరు అమ్మాయిల వివరాలను పోస్టు చేశారు. ఆ వివరాలు చూసిన ఓ వ్యక్తి పెద్ద కుమార్తె నచ్చిందని ఆ వృద్ధునితో మాట కలిపాడు. మరుసటి రోజు అతడే ఫోన్ చేసి మీ చిన్న కుమార్తెను మా పెద్దన్నయ్య కొడుక్కి ఇస్తారా ఇద్దరు అమ్మాయిలు ఒకటే చోట కలిసి ఉంటారు అంటూ ఆ వృద్ధుడిని నమ్మించాడు. ఇద్దరు కూతుళ్లకు ఒకటే ఇంటి నుండి పెళ్లి సంబంధం రావడంతో ఆ తండ్రి ఎంతో ఆనందపడ్డాడు. దాదాపు వారం రోజుల పాటు వారి మధ్య ఫోన్ ల ద్వారానే సంభాషణలు జరిగాయి. ముందుగా ఫోన్ చేసిన వ్యక్తి మరోసారి ఫోన్ ద్వారా సంప్రదించి తన కొడుకు అర్జెంటుగా యూఎస్ కు వెళ్లాలని, త్వరగా పెళ్లి చేసేద్దామని నమ్మబలికాడు. ఇద్దరి అమ్మాయిలకు సంబంధించి ముందుగానే నిశ్చితార్థం పెట్టుకుందామని చెప్పాడు. అనంతరం డబ్బు కూడా అడిగాడు. అతడి మాటలు నమ్మిన ఆ తండ్రి అతడికి పలు దఫాలుగా రూ. 26 లక్షల వరకు ముట్టజెప్పాడు. ఇద్దరు కూతుళ్లకు పెళ్లిళ్లు అయిపోతే బాధ్యత తీరుతుందన్న భ్రమలోనే ఉన్నాడు ఆ తండ్రి. వాళ్లు ఎంత అడిగితే అంత ఇస్తూ పోయాడు. ఏదో ఓ కారణం చెప్పి తరచూ పెళ్లి చూపులను వాయిదా వేస్తూ వస్తున్నారు. అసహనానికి గురైన ఆ తండ్రి వారి సామాజిక వర్గానికి చెందిన వెబ్ సైట్ లో ఎంక్వైరీ చేశాడు. అడిగిన ఎవరికీ వారి వివరాలు తెలియదనే రిప్లై వచ్చింది. ఆ తండ్రి చెప్పిన వివరాలతో వెబ్ సైట్ లో ఎవరూ లేరని తేలడంతో ఆ వృద్ధ తండ్రి గుండె పగిలినంత పనైంది. ఇంతకాలం రూపాయి రూపాయి కూడబెట్టిన డబ్బు అంతా వారు కాజేయడం, కూతుళ్ల పెళ్లి అయిపోతుందన్న ఆశ అన్నీ పటాపంచలు కావడంతో ఆ తండ్రి కన్నీరు మున్నీరయ్యాడు. ఇద్దరి కుమార్తెల భవిష్యత్తును కాపాడాలని, దోచుకున్న డబ్బులు ఇప్పించాలంటూ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చందానగర్ లో నివాసం ఉండే ఐటీ ఉద్యోగి డిసెంబర్ చివరి వారంలో ఆన్ లైన్ లో కాల్ కోసం(ఎస్కార్ట్ సర్వీస్) వెతికాడు. ఓ వైబ్ సైట్ లో కనిపించిన లింకు క్లిక్ చేయగానే వాట్సాప్ నంబర్ దొరికింది. పటేల్ ఛార్మి వ్యక్తి పేరుతో పరిచయం చేసుకున్న వ్యక్తి వాట్సాప్ ద్వారా కొందరు అమ్మాయిల చిత్రాలు పంపాడు.

# కాంగ్రెస్, జేడీఎస్ మధ్య పొత్తు కుదరదు

(మొదటిపేజీ తరువాయి)

60 శాతం కన్నా ఎక్కువ ఓట్లు లభిస్తాయని చెప్పారు. కాంగ్రెస్ సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. తనకు ఇవే చివరి ఎన్నికలని, భవిష్యత్తులో తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, అయితే రాజకీయాల నుంచి విరమించుకోబోనని తెలిపారు. పని చేసే పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను కోరినట్లు తెలిపారు. దేశ భవిష్యత్తు కూడా ఈ ఎన్నికల్లో ఇమిడి ఉన్నట్లు తెలిపారు.

# హైకమాండ్, కేడర్ మధ్య ఐ ప్యాక్ చిచ్చు

**విజయవాడ,:**

ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులైన వారు, వైసీపీ అంటే ఎనలేని అభిమానం చూపేవారు ఒక్కొక్కరుగా దూరమవుతున్నారు. అదే సమయంలో పార్టీ క్యాడర్‌తో హైకమాండ్‌కు దూరం పెరిగిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. నెల్లూరు జిల్లాలో పార్టీ వ్యవహారాలు ఓ కుదుపు కుదిపేయగా ఇప్పుడు ప్రకాశం జిల్లాలో అలాంటి పరిస్థితి వచ్చింది. పార్టీ నేతల్లో బయటపడని అసంతృప్తి కనిపిస్తోందని గుసగుసలు ఎక్కవగానే వినిపిస్తున్నాయి. దీనికి కారణం సీఎం జగన్ ఎక్కువగా ఆధారపడుతున్న ఐ ప్యాక్ అన్న మాట మాత్రం ఐ పార్టీలో ఏకగ్రీవనంగా వినిపిస్తోంది. మొత్తం ఐ ప్యాక్ డామినేషన్ వల్లే సమస్య వస్తోందని ఆ పార్టీ నేతలు అసహనానికి గురవుతున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం అనే ఆలోచన ఐ ప్యాక్‌ది. ఆ తర్వాత జగనన్నే మా నమ్మకం.. మా భవిష్యత్ వంటి స్టిక్కర్ల ఉద్యమం కూడా ఐ ప్యాక్ ఆలోచన. ఐ ప్యాక్ వైసీపీ పార్టీ వ్యవహారాల్లో ఎంతగా చొచ్చుకుపోయిందంటే.. గడపగడపలో అంటించిన స్టిక్కర్లన్నీ ఐ ప్యాక్ అనుబంధ కంపెనీ పేరు మీదనే ప్రింట్ చేయించారు. అంటే పార్టీ మెటీరియల్ కూడా ఐ ప్యాకే సప్లయ్ చేసింది. ఇక పార్టీ రోజు వారీ వ్యవహారాల్లో కూడా ఐ ప్యాక్ కీలక పాత్ర పోషిస్తోంది. కొన్నాళ్ల కిందట సీఎం జగన్ నియోజకవర్గ సమావేశాలు పెట్టాలనుకున్నారు. కుప్పంతో ప్రారంభించారు. కొన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు చేశారు. ఆ సమీక్షలకు ఎవరు రావాలి..అన్నది కూడా ఐ ప్యాకే ఎంపిక చేసింది. ఇటీవల ప్రతి నియోజకవ్రగానికి ఓ సలహాదారుడ్ని నియమించారు. ఇది కూడా ఐ ప్యాక్ చాయిసే. దీంతో అసలు పార్టీ నేతల ప్రమేయం అనేది లేకుండా పోయింది. ఐ ప్యాక్ తరపున రిషిరాజ్ అనే స్ట్రాటజిస్ట్ వ్యవహారాలన్నీ చక్క బెడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో నలుగురు ఐదుగురుతో ఉండే ఓ టీంను నియమించుకున్నారు. వారే నియోజకవర్గ వ్యవహారాలను చక్క బెడుతున్నారు. చివరికి ఎమ్మెల్యేలు ఏ ఊరికెళ్లాలి.. ఎవరితో మాట్లాడాలి.. ఎవరితో మాట్లాడకూడదన్నది కూడా వారే డిసైడ్ చేస్తున్నారన్న అసంతృప్తి ఎమ్మెల్యేల్లో కనిపిస్తోంది. సీనియర్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి దశాబ్దాల పాటు రాజకీయాలు చేసిన ఆనం రామనారాయణరెడ్డిని కూడా ఐ ప్యాక్ ఇలా నియంత్రించాలనుకోవడంతో ఓ సారి సభలోనే ఐ ప్యాక్ ప్రతినిధిపై మండిపడ్డారు. ఆయన బయయపడ్డారు. చాలా మంది బయటపడలేదని చెప్పుకుంటున్నారు. పార్టీలో ఎవరిని చేర్చుకోవాలన్నా. ఎవరినైనా బయటకు పంపాలన్నా.. ఐ ప్యాక్ ప్రతినిధులే డిసైడ్ చేస్తున్నారని అంటున్నారు. చివరికి సీఎం జగన్ దగ్గర బంధువు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి విషయంలో కూడా ముందుగా ఐ ప్యాక్ ప్రతినిధే మాట్లాడారని అంటున్నారు. వైసీపీకి ఇటీవలి కాలంలో చాలా మంది రాజీనామా చేస్తున్నారు. జగన్‌కు అత్యంత విధేయుడైన విజయసాయిరెడ్డి ఇప్పుడు పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదు. గతంలో ఆయన లేకుండా ఏ పని జరిగేది కాదు. గత ఎన్నికలకు ముందు ఐ ప్యాక్ టీం ఆయన కనుసన్నల్లోనే పని చేసేది. కానీ ఇప్పుడు ఆయన జాడలేదు. దీనికి ఐ ప్యాక్ కారణం అంటున్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యవహారం జరగడానికి నెల్లూరులో పార్టీ చిందరవందర కావడానికి కూడా కారణం ఐ ప్యాకేనంటున్నారు. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.. ఓ సలహాదారుడ్ని నియమించి తనను లెక్కలోకి లేకుండా చేశారన్న కారణంతోనే పార్టీకి దూరమయ్యారు. చివరికి బాలినేని విషయంలోనూ అన్ని వేళ్లూ ఐ ప్యాక్ వైపు చూపిస్తున్నాయి. రిషిరాజ్ ఐ ప్యాక్ సిబ్బందిని విస్తృతంగా నియమించుకున్నారు. అలాగే ఇంటలిజెన్స్ వ్యవస్థను పూర్తి స్థాయిలో వాడుకుంటున్నారన్న అభిప్రాయం ఉంది. ఇక నిర్ణయాలన్నీ ఆయనే తీసుకుంటున్నారని జగన్ దాకా వెళ్లడం నేతలు ఫీలవుతున్నారు. వైసీపీ పార్టీ క్యాడర్, హైకమాండ్ మధ్య గ్యాప్ పెరిగిపోయిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యేలతో కూడా నేరుగా సీఎం జగన్ ఈ నాలుగేళ్లలో సమావేశం అయిన సందర్భం లేదు. ఏదైనా సమీక్ష పెడితే ప్రసంగించి పంపేస్తున్నారు. ముఖాముఖి మాట్లాడటం లేదు. ఎమ్మెల్యేల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక ఇతర నేతల సంగతి చెప్పాల్సిన పని లేదు. అంతా ఐ ప్యాక్ చూస్తుందన్న కారణంగా జగన్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదంటున్నారు. ఫలితంగా పార్టీలో అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. తన మాటల్లో స్వచ్ఛత ఉందనుకుంటే, నిజాయితీ ఉందనుకుంటే, ప్రజలందరు ఈ విషయంలో తనకు అండగా నిలబడాలని కోరారు ఎమ్మెల్యే కోటంరెడ్డి. అధికార పక్షానికి దూరంగా జరిగినా రూరల్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని, మాటతప్పని, మడమతిప్పని పోరాటాలు ప్రజల అండతో చేస్తామన్నారు

# ఐడియా స్థానంలో జియో

**గాంధీనగర్:**

గుజరాత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరూ రిలయన్స్ జియో సిమ్‌లోకి మారాలని ఆదేశించింది. గత 12 సంవత్సరాలుగా సేవలు అందించిన వోడాఫోన్ ఐడియా సర్వీస్ స్థానంలో రిలయన్స్ జియోను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గుజరాత్ ప్రభుత్వానికి, రిలయన్స్ జియో సంస్థకు కుదిరిన ఒప్పందంలో భాగంగానే ఈ మొబైల్ సేవలు అందించనున్నారు. అయితే ఈ కొత్త ఒప్పందం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు తమ పాత నంబర్లతోనే జియోలోకి మారిపోవచ్చు. అలాగే వీరికి క్లోజుడ్ యూజర్ గ్రూప్ ప్లాన్ కింద నెలకు రూ.37 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆఫర్‌లో వారికి ఫ్రీ కాలింగ్, 3000 ఎస్ఎమ్ఎస్‌లు చేసుకోవచ్చు. అదనపు ధరలతో 4జీ, 5జీ డేటా ప్లాన్‌లు కూడా లభిస్తాయి. అయితే ఈ ఒప్పందం ప్రకారం మొదటగా రెండు సంవత్సరాల వరకు రిలయన్స్ జియో తమ సేవలును ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తుంది. ఆరు నెలల తర్వాత గుజరాత్ ప్రభుత్వం మొబైల్ ఫోన్ సర్వీసుల నాణ్యతను పరిశీలిస్తుంది. ఈ సేవలు సరైన సంతృప్తి ఇవ్వలేకపోతే ఈ ఒప్పందం కూడా రద్దవుతుంది. అలాగే కొత్తగా వచ్చే జియో సిమ్‌లలో వినియోగదారులందరికి మొదటి ఐదు నంబర్లు కామన్‌గా ఉండనున్నాయి. ఒకవేళ వినియోగదారులు ఇంతకు ముందు ఉన్న మొబైల్ నెంబర్లనే కావాలనుకుంటే వారికి ఎటువంటి చెల్లింపులు లేకుండానే జియో సిమ్‌లోకి మారేలా అవకాశం కల్పించింది.

# వార్నింగ్ ఇచ్చినా..తగ్గని కార్యదర్శులు

**హైదరాబాద్:**

ఒకరిది ఉద్యోగాల కోసం పోరాటం.. మరొకరిది పట్టు కోసం పాకులాట.. ఎవరి పట్టులో వారే.. తగ్గేదే లే అంటున్నారు. తెలంగాణ సర్కారు అల్టిమేటం ఇచ్చినా కార్యదర్శులు వెనక్కి తగ్గలేదు. 11వ రోజు కూడా జీపీఎస్ సిబ్బంది ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వం ఇచ్చిన డెడ్‌లైన్ ముగిసినా సమ్మెలోనే ఉన్నారు. ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ఇచ్చిన వార్నింగ్‌ను సైతం పక్కన బెట్టారు సిబ్బంది. తుమ్మితే ఊడిపోయే కొలువులు మాకొద్దు? మీరే ఉంచుకోండి అంటూ ప్రభుత్వానికే సవాల్ చేశారు జూనియర్ పంచాయతీ సెక్రటరీలు. తెలంగాణా సర్కార్‌తో అమీతుమీ అంటున్నారు. 9 వేల మంది జేపీఎస్‌లు సమ్మె సైరన్ మోగించి 11 రోజుకు చేరింది. తమ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెయిట్ అండ్ సీ అంటోంది. మంత్రి ఎర్రబెల్లి ఒకటికి రెండుసార్లు.. చర్చలు జరిపినా ఫలితం లేదు. అందుకే చివరి అస్త్రంగా.. మంగళవారం వరకు డ్యూటీలో చేరాలంటూ అల్టిమేటం ఇచ్చింది. ఐనా సిబ్బంది వెనక్కు తగ్గకుండా తమ ఆందోళనను కొసాగిస్తున్నారు. జిల్లాల వారీగా ధర్నాలు, రాస్తారోకోలతో పాటు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. కరీంనగర్‌లో జీపీఎస్ సిబ్బందికి బీజేపీ నేతలు మద్దతు తెలిపారు. సమస్యను పరిష్కరించాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల డిమాండ్ చేశారు. టీజేఎస్ నేత కోదండరామ్ సైతం సిబ్బంది దీక్షలకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు .పోరాటాన్ని ఎంత వరకైనా తీసుకెళ్తామంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ కోరారు.. సిరిసిల్ల జిల్లాలో కార్యదర్శులు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. కలెక్టర్ చౌరస్తాలో ధర్నా చేశారు. అంతేకాకుండా.. రాష్ట్ర వ్యాప్తంగా జేపీఎస్, ఓపీఎస్ కార్యదర్శుల నిరసనలు కొనసాగాయి.

# అక్కడ పులులు ఉన్నాయి జాగ్రత్త

**కర్నూలు:**

శ్రీశైలం సాగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పులుల జాడను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులులకు సంబంధించిన అడుగులను గుర్తించిన అధికారులు వాటిని పరీక్షించి నిర్ధారించారు.

అవును పులులు తిరుగుతున్నాయి..శ్రీశైలం, సాగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పులుల జాడను అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. లభించిన పగ్ మార్క్స్ ను ఆధారంగా చేసుకొని ఒక ఆడ పులి, రెండు పులి పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. వెల్దుర్తి మండలంలోయపల్లి ఫారెస్ట్ లో పులులకు సంబంధించిన కీలకమైన పగ్ మార్క్స్ గుర్తింపుతో స్థానికులలో భయాందోళన వ్యక్తం అవుతోంది. అయితే భయపడాల్సిన అవసరం లేదని అటవీ అధికారులు చెబుతున్నారు. లభించిన ఆధారాలు మేరకు జనవాసాలకు దూరంగా డీప్ ఫారెస్ట్ లో పులులు సంచరిస్తున్నాయని తెలిపారు. ఇంకా ఆవాసం ఏర్పాటు చేసుకోకపోవడంతో అడవిలో స్థిరనివాసం కోసం పులులు సంచరిస్తూ ఉన్నాయని అంటున్నారు. పల్నాడు రిజర్వ్ ఫారెస్ట్, సాగర్ శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ మధ్య సంచరిస్తున్నట్లుగా అధికారులు భావిస్తున్నారు. జనావాసాలకు దూరంగా అడవిలో పులులు సంచరిస్తున్నాయని డిఎఫ్ఓ రామచంద్రరావు వెల్లడించారు.

**టెక్నాలజీతోనే పులుల జాడ గుర్తింపు..**

పల్నాడు అటవీ ప్రాంతంలో పులి సంచారాన్ని గుర్తించేందుకు ఫారెస్ట్ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భయపడ వలసిన అవసరం లేదని తెలియచేస్తున్నారు. పులులు సమీప గ్రామలలోకి రావని తెలిపారు. అయితే అధునాతన సాంకేతికతను ఉపయోగించి పులులకు సంబంధించిన జాడను కనుగొనేందుకు అటవీ శాఖ అధికారులు ప్రయత్నాలుసాగిస్తున్నారు. దీంతో అధికారులు ఏప్పటికప్పుడు అలర్ట్ అయి పులుల సంచారంపై నిఘా పెట్టారు. ఇప్పటివరకు పులుల సంచారంపై అంతగా అనుమానాలు లేవు. అయితే తాజాగా లభించిన ఆనవాళ్లతో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.

ట్రాప్ కెమెరాలు ఏర్పాటు...

దుర్గి మండలం గజాపురం అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు ఫారెస్ట్ అధికారులు. గత నెల 21వ తేదీని గజాపురం వద్దే ఆవుపై పులులు దాడి చేశాయి. కాకిరాల బీట్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసారు. పులులు నీటి తావుల వద్దకు వచ్చే అవకాశం ఉండటంతో అక్కడ ట్రాప్ కెమెరాలను పెట్టామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.ట్రాప్ కెమేరాల్లో ఇప్పటి వరకు భౌతికంగా పులులకు సంబంధించిన జాడలు లభ్యంకాలేదు.

**టైగర్ టెన్షన్...**

పల్నాడు జిల్లా దుర్గి మండలం గజాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో పులులు ఆవుపై దాడి చేసి చంపి వేసిన ఘటన వెలుగులోకి వచ్చిననాటి నుండి టైగర్ టెన్షన్ మొదలైది. వినుకొండ, మాచర్ల రేంజ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న మూడు మండలల పరిధిలోని 24 గ్రామాలలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పెద్ద పులులు తమ గ్రామాలపై పడి బీభత్స చేస్తాయో అన్న టెన్షన్ గ్రామస్థులను వెంటాడు తోంది. ఈ గ్రామలలో ప్రజలు ప్రధానంగా పశు పోషనపై ఆధార పడతారు. ఆవులను, గొర్రెలను మేపేందుకు అడవులలోకి వెళుతుంటారు. గజాపురం లో పులి దాడి ఘటనతో భయాందోళనకు గురయ్యారు స్థానికులు. ఆవుపై పులి దాడి చేసిన నాటి నుంచి పశువులను తండా వాసులు అడవిలోకి తీసుకు వెళ్ళడం లేదు. ఎప్పుడు పులులు గ్రామంపై దాడి చేస్తాయోనని బిక్కబిక్కు మంటున్నారు.

**సర్వసిద్ధమైన ఫారెస్ట్ అధికారులు**

ఫారెస్ట్ అధికారులు ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకున్నారు. ఆవును చంపిన తర్వాత పులి జాడా ఎక్కడా నమోదు కాకకావడంతో, అధికారులు సైతం తలలు పట్టుకున్నారు. అయితే ఇప్పుడు పాదముద్రలు లభించటంతో మరింత అప్రమత్తం అయ్యారు. నాగార్జున సాగర్ రిజర్వు ఫారెస్ట్ నుంచి ఇతర పులల నుంచి విడిపోయన రెండు సంవత్సరాల వయస్సు ఉన్న పులి పిల్లలు గా భావిస్తున్నారు. కంద్రిక, కాకిరాల, కనుమల చెరువు, అడిగొప్పల బీట్ ను అప్రమత్తం చేశారు.

# అసెంబ్లీ బరిలోకి ఎంపీలు

**వరంగల్:**

ఎన్నికల ఏడాది కావటంతో తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇక అధికార పార్టీ(బీఆర్ఎస్)లో స్వరాలు మారుతున్నాయి. మరోవైపు టికెట్ల అంశం కూడా తెరపైకి వస్తోంది. . చాలా నియోజకవర్గాల్లోనూ అసమ్మతి మంటలు రాజుకుంటున్నాయి. ఇదిలా ఉన్నప్పటికీ వచ్చే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొవటం, వ్యూహ రచన విషయంలో బీఆర్ఎస్ హైకమాండ్ క్లారిటీతోనే ఉందన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన బీఆర్ఎస్.... రేసు గుర్రాలపై ఫోకస్ పెంచుతోంది. చాలా స్థానాల్లో సిట్టింగ్ లకే మరోసారి ఛాన్స్ ఉండగా... మరికొన్ని స్థానాల్లో మాత్రం కొత్త అభ్యర్థులను నిలిపాలని చూస్తోంది. ఈ క్రమంలో ఎంపీ మాలోతు కవితకు కొత్త బాధ్యతలు కట్టబెట్టింది పార్టీ అధినాయకత్వం. ఈ పరిణామం కాస్త ఆసక్తికరంగా మారింది.రాష్ట్రవ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తోంది బీఆర్ఎస్. ఇందుకోసం ప్రత్యేకంగా ఇంఛార్జ్ లను కూడా నియమించింది. ఈ క్రమంలోనే మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవితకు భద్రాచలం నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారు. నిజానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పరిస్థితి పటిష్టంగా లేదు. గత ఎన్నికల్లో కేవలం ఒకే ఒక సీటుకే పరిమితం అయింది. ఆ తర్వాత పలువురు ఎమ్మెల్యేలు కారు ఎక్కినప్పటికీ... ప్రస్తుతం కూడా అంతర్గతంగా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మధ్యనే మాజీ ఎంపీ పొంగులేటిపై వేటు వేశారు. దీంతో బీఆర్ఎస్ లో ఉన్న పలువురు ముఖ్య నేతలు ఆయనతో నడిచే పనిలో ఉన్నారు. ఆ విషయానికి వస్తే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా భద్రాచలం నుంచి పోటీ చేసిన డాక్టర్ డా. తెలం వెంకట్రావు కూడా ఈ జాబితాలో ఉన్నారు. పొంగులేటితోనే తన ప్రయాణమని కూడా చెప్పారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనేది ప్రశ్నగా మారింది.ఎంపీ కవితకు భద్రాచలం నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది అధినాయకత్వం. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమెకే టికెట్ కేటాయించే అవకాశం ఉందన్న టాక్ కూడా ఓవైపు నుంచి వినిపిస్తోంది. కవిత ప్రస్తుతం మహబూబాబాద్ ఎంపీగా ఉన్నారు. భద్రాచలం నియోజకవర్గం కూడా ఈ పార్లమెంట్ సీటు పరిధిలోకి వస్తోంది. నిజానికి ఎంపీ కవిత అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉండాలని భావిస్తున్నారు. కుదిరితే డోర్నకల్ లేదా మహబూబాబాద్ నుంచి రేసులో ఉండాలని చూస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పరిస్థితుల దృష్ట్యా... బలమైన అభ్యర్థులను నిలపాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఆ కోణంలోనే ఎంపీ కవితను భద్రాచలం ఇంఛార్జ్ గా నియమించిందా..? లేక పరిస్థితులను చక్కదిద్దే బాధ్యతల వరకు పరిమితం చేసి కొత్త అభ్యర్థిని నిలబెడుతుందా..?అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇక కామ్రేడ్లతో పొత్తు కుదిరితే భద్రాచలం సీటును కూడా కమ్యూనిస్టులు అడిగే అవకాశం ఉంది.మొత్తంగా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో....ప్రధాన పార్టీలు అస్త్రాలను సిద్ధం చేసేస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన నేతలు కూడా టికెట్లపై లెక్కలు వేసుకుంటున్నారు. కుదరకపోతే పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఫలితంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయం మరింత హాట్ హాట్ గా మారే అవకాశం ఉంది.

# ఎన్నికల బరిలోకి వారసులొస్తున్నారు

**నల్గొండ:**

తెలంగాణలో ఎన్నికల ఏడాది కావటంతో పాలిటిక్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రధాన పార్టీల నుంచి టికెట్లు ఆశించే వారి సంఖ్య పెరిగిపోతోంది. సిట్టింగ్ లు ఉన్నచోట కూడా ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలన్న టార్గెట్ తో అడుగులు వేస్తున్నారు నేతలు. ఆ విషయానికొస్తే అధికార బీఆర్ఎస్ లో ఈ పరిస్థితి కాస్త ఎక్కువగానే ఉంది. చాలా నియోజకవర్గాల్లోనూ అసమ్మతి మంటలు రాజుకుంటున్నాయి. ఇప్పటికే ఎన్నికల మూడ్ లోకి వెళ్లిన బీఆర్ఎస్.... రేసు గుర్రాలపై ఫోకస్ పెంచుతోంది. చాలా స్థానాల్లో సిట్టింగ్ లకే మరోసారి ఛాన్స్ ఉండగా... మరికొన్ని స్థానాల్లో మాత్రం కొత్త అభ్యర్థులను నిలిపాలని చూస్తోంది. అయితే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సీటుపై ఓ యువనేత కన్నేశారన్న చర్చ గట్టిగా జరుగుతోంది. ఇదీ కాస్త టాక్ ఆఫ్ ది నల్గొండగా మారిపోయింది.వచ్చే ఎన్నికల్లో తాము బరిలో ఉండకుండా... వారసులను దింపాలని కొందరు సీనియర్ నేతలు భావిస్తున్నారు. ఆ దిశగా అధినాయకత్వంతో కూడా చర్చలు జరుపుతున్నారు. అలాంటి నేతల్లో బీఆర్ఎస్ సీనియర్ నేత, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకరిగా ఉన్నారు. ఆయన వారసుడిగా అమిత్ రెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలపాలని యోచిస్తున్నారు. ఇక అమిత్ రెడ్డి కూడా నల్గొండ జిల్లా కేంద్రంగా యాక్టివిటీస్ పెంచుతున్నారు. 'గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్' పేరుతో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు, ఆన్ లైన్ కోచింగ్ వంటి వాటిని కూడా తీసుకొస్తున్నారు. అయితే ఓవైపు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూనే.... పొలిటికల్ ఎంట్రీ ఇవ్వాలని చూస్తున్నారని తెలుస్తోంది. ఇందుకు ఆయనకు కనిపిస్తున్న ఆప్షన్ 'మునుగోడు' సీటు అన్న టాక్ జిల్లాలో గట్టిగా వినిపిస్తోంది. గుత్తా సుఖేందర్ రెడ్డి ఆ దిశగా పావులు కదుపుతున్నారని... ఇప్పటికే అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారన్న చర్చ జోరందుకుంది.నిజానికి ఉమ్మడి నల్గొండ జిల్లాపై మంచి పట్టు ఉన్న నేతల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకరని చెప్పొచ్చు. ముఖ్యంగా నల్గొండ, మిర్యాలగూడ, మునుగోడు నియోజక వర్గాల్లో మంచి అనుచరగణం కూడా ఉంది. గతంలో పలుమార్లు పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఆయన... ప్రస్తుతం శాసనమండలి ఛైర్మన్ గా ఉన్నారు. మొన్న జరిగిన మునుగోడు బైపోల్ సందర్భంలోనూ గుత్తా పేరు గట్టిగా వినిపించింది. దాదాపు ఆయనకే ఖరారు అన్న రేంజ్ లో చర్చ జరిగింది. అయితే చివరికి కూసుకుంట్లకే టికెట్ ఇచ్చారు కేసీఆర్. ప్రస్తుతం నల్గొండ, మిర్యాలగూడ సీట్లతో పోల్చితే... మునుగోడుపై కాస్త ఎక్కువగానే ఫోకస్ చేశారని తెలుస్తోంది. మొత్తంగా ఈ మూడింటిల్లో ఎక్కడ్నుంచి టికెట్ ఇచ్చినా బరిలో దిగాలని భావిస్తున్నారని సమాచారం. ఇప్పటికే పలువురు సిట్టింగ్ లకు హెచ్చరికలు జారీ చేశారు కేసీఆర్. పని తీరు మార్చుకోకపోతే టికెట్ ఉండదని కూడా తేల్చి చెప్పారు. అయితే ఈ జాబితాలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు ఎవరైనా ఉంటారా..? ఉంటే ఎవరు..? అన్న చర్చ కూడా షురూ అయింది. అలాంటి పరిణామాలే జరిగితే జరిగితే గుత్తా వారుసుడికి దాదాపు లైన్ క్లియర్ అయ్యే ఛాన్స్ ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో గులాబీ బాస్ ఆలోచన ఎలా ఉండబోతుందనేది చివరి వరకు ఆసక్తికరంగానే ఉండనుంది.మొత్తంగా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో....టికెట్ల కోసం బిజీ అయిపోతున్నారు నేతలు. ఇవన్నీ ఇలా ఉన్నప్పటికీ సర్వేల ఆధారంగానే గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఆ దిశగానే కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పలు స్థానాల నుంచి ఎవరు పోటీ చేస్తారనే దానిపై కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# నీరా కేఫ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్**

ట్యాంక్ బండ్ పై ఇటీవల ప్రారంభించిన నీరా కేఫ్ ను మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నీరా కేఫ్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, ప్రజలకు అందించే తెలంగాణ పిండి వంటకాలు, మాంసాహార వంటకాలు, నీరా ప్రాసెసింగ్ యూనిట్ లను పరిశీలించారు. నీరా కేఫ్ కు వచ్చిన వినియోగదారులను కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నీరా కేఫ్ లో అందిస్తున్న వంటకాలను రుచి చూశారు. నాణ్యమైన వంటకాలను ప్రజలకు అందించాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు. ప్రకృతి, సాంప్రదాయ ఎన్నో ఔషధ గుణాలున్న నీరా పై కొందరు ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారం పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

**కావలి**

ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 12వ తేదీ నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఈనేపథ్యంలో ఏర్పాట్లను వ్యవసాయ మరియు సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. అధికారులతో సమీక్షించి హెలిప్యాడ్ ప్రదేశాన్ని,సభ ప్రాంగణాన్ని చూసి పలు సూచనలు చేసారు. మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, శాసనమండలి సభ్యులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా కలెక్టర్ హరి నారాయణ్, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## యూకే పర్యటనకు మంత్రి కేటీఆర్

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో తెలంగాణ పరిశ్రమలు మరియు ఐటి శాఖ మంత్రి కే తారకరామారావు ఈరోజు యూకే పర్యటనకు బయలుదేరారు. ఈరోజు ఉదయం యుకేకు బయలుదేరిన మంత్రి కేటీఆర్ 13వ తేదీ వరకు తన పర్యటనను కొనసాగిస్తారు. మంత్రి కేటీఆర్ తన పర్యటనలో భాగంగా యూకే లోని పారిశ్రామిక దిగ్గజ సంస్థలతోపాటు... వ్యాపార వాణిజ్య సంఘాలతో సమావేశం అయి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని వివరిస్తారు.

## తిరుమల పవిత్రతను కాపాడండి

**తిరుపతి**

తిరుమల పవిత్రతను కాపాడాలని టీటీడీ ఏడి బిల్డింగ్ వద్ద అఖిలపక్షం ధర్నా నిర్వహించారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయకండి. పవిత్రతను కాపాడలేని అధికారులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. ఈవో ధర్మారెడ్డిని వెంటనే తొలగించండని డిమాండ్ చేసానే.. ఫ్లెక్సీలతో టిడిపి జనసేన కార్యకర్తలతో ఏ డి బిల్డింగ్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు.

## కాలిపోయిన మృతదేహం లభ్యం

**విజయవాడ**



కృష్ణా జిల్లా పెద్దపులి పాకలో దారుణం జరిగింది. కాలిపోయిన స్థితిలో యువకుడి మృతదేహం లభ్యం అయింది. మృతుడు విజయవాడకు చెందిన జీవన్ (22)గా గుర్తించారు. జీవన్ పొట్టి శ్రీరాములు కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం బర్త్ డే పార్టీ ఉందని ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. బుధవారం ఉదయం మృతదేహాన్ని కనుగొన్నారు. జీవన్ మృతితో కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల రిమాండ్ పొడిగింపు

**హైదరాబాద్**

మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో జైలు లో వున్నా వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్కుమార్ రెడ్డిలకు సీబీఐ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఇద్దరికి వచ్చే నెల 2 వరకు రిమాండ్ పొడిగించింది.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి పటిష్టమైన ఏర్పాట్లు

**హైదరాబాద్**

బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణానికి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కళ్యాణ ఏర్పాట్లపై బుధవారం నాడు మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ 19 న ఎదుర్కోళ్ళు, 20 న కళ్యాణం, 21 న రథోత్సవం జరుగుతాయి. అమ్మవారి కల్యాణానికి లక్షలాది మంది భక్తులు రానున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు.

## ద్వారకా తిరుమలకు భారీ ఆదాయం

**ఏలూరు**

ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల చినవెంకన్నకు హుండీల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. గడచిన(40)రోజుల కాలానికి గాను స్వామివారికి నగదు రూపంలో 3.70కోట్ల రూపాయల అధిక ఆదాయం లభించింది.స్థానిక ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ జరిగిన ఈ లెక్కింపులో దేవాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల లెక్కింపులో స్వామివారికి 3.70.03.230 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు. అలాగే భక్తుల కానుకలు రూపేణా 804గ్రాముల బంగారం 10 కేజీల705గ్రాముల వెండి లభించినట్లు ఆలయ ఈవో వివరించారు.

# టీడీపీ గూటికి బాలినేని..?

**ఒంగోలు:**



బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. సొంత పార్టీ నేతలే తనపై కుట్ర చేస్తున్నారని ఇటీవల బాలినేని కంటతడి పెట్టుకున్నారు. పంచాయితీ సీఎం జగన్ వద్ద వరకూ వెళ్లినా కొలిక్కి రాలేదు. మంత్రి పదవి పోయినప్పటి నుంచి బాలినేని అసంతృప్తితో ఉన్నారు. మంత్రి పదవి తీసేసిన వైసీపీ అధిష్ఠానం.. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కో-ఆర్డినేటర్ పదవి కట్టబెట్టింది. అవేవీ బాలినేనికి సంతృప్తినివ్వలేకపోయాయి. పార్టీలో తాను టికెట్లు ఇప్పించిన వాళ్లే తనను లెక్కచేయకపోవడంపై అసంతృప్తిగా ఉన్న బాలినేని.. ఇటీవల కో-ఆర్టినేటర్ పదవికి రాజీనామా చేశారు. నెల్లూరు జిల్లాలో ఎదురైన అనుభవంతో... ప్రకాశం జిల్లా పరిణామాలపై వైసీపీ అధిష్ఠానం ముందుగా స్పందించింది. బాలినేని శ్రీనివాస్ రెడ్డి తాడేపల్లికి పిలిపించి సీఎం జగన్ మాట్లాడారు.సీఎం జగన్ తో మాట్లాడినా బాలినేనిలో సంతృప్తి కనిపించలేదు. సీఎం జగన్ తో భేటీ తర్వాత ఒంగోలు వచ్చిన బాలినేని ప్రెస్ మీట్ పెట్టి సొంత పార్టీ నేతలపైనే విమర్శలు చేశారు. తనపై కుట్ర జరుగుతోందని బహిరంగంగా విమర్శలు చేశారు. తాను పార్టీ మారబోతున్నట్టు వస్తున్న వార్తలను కూడా బాలినేని తిప్పికొట్టారు. తాను ఎవరిపైనా అధిష్టానానికి ఫిర్యాదు చేయలేదని, చేయబోనన్నారు. అది తన నైజం కాదన్న ఆయన.. కానీ తనపై చాలామంది అధిష్టానానికి ఫిర్యాదు చేస్తున్నారని ఆవేదన చెందారు. పార్టీ మారుతున్నానంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు.బాలినేని శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేసిన కో-ఆర్టినేటర్ బాధ్యతలను సీఎం జగన్ విజయసాయి రెడ్డికి అప్పగించారు. బాలినేని సీఎం జగన్ సమీప బంధువు అయినప్పటికీ ఉపేక్షించేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. ఇటీవల సైలెంట్ అయిన విజయసాయి రెడ్డికి మళ్లీ పవర్స్ ఇచ్చారు. తాజా పరిణామాలు చూస్తుంటే ప్రకాశం జిల్లాలో వైసీపీ గట్టి ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రకాశం జిల్లాలో బాలినేని శ్రీనివాస్ రెడ్డి వైసీపీకి కీలకనేత. పార్టీ పెట్టినప్పటి నుంచి జగన్ వెంట ఉన్న నేత. ఇప్పుడు బాలినేని పార్టీని వీడితే జిల్లాలో కోలుకోలేని దెబ్బ తగలుతుంది. అందుకే ఈ సమస్యను పరిష్కరించేందుకు వైసీపీ అధిష్ఠానం ట్రబుల్ షూటర్ గా పేరున్న విజయసాయిరెడ్డిని రంగంలోకి దింపారని సమాచారం.బాలినేని, సుబ్బారెడ్డికి మధ్య గ్యాప్ పెరిగింది. ఇటీవల ప్రెస్ మీట్ లో వైవీ సుబ్బారెడ్డిపై బాలినేని పరోక్షంగా విమర్శలు చేశారు. అలాగే విజయసాయి రెడ్డి, సుబ్బారెడ్డి మధ్య సత్సంబంధాలు లేవని సమాచారం. ఇప్పుడు శత్రువుకు శత్రువు మిత్రుడు మాదిరిగా బాలినేని, విజయసాయిరెడ్డి ఒకటి అవుతారని వైసీపీ వర్గాల్లోని జోరుగా చర్చ జరుగుతోంది.మరోవైపు బాలినేని టీడీపీ పార్టీ వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో కూడా బాలినేని టీడీపీ చేరతారని విస్తృతంగా ప్రచారం జరిగింది. కానీ బాలినేని వైసీపీ నుంచి పోటీ చేశారు. ఇప్పుడు పరిస్థితుల మారిపోవడంతో వైసీపీలో ఇమడలేకపోతున్నారని, త్వరలో టీడీపీ చేరతారని ప్రచారం జరుగుతోంది. టీడీపీ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని కూడా టాక్ వినిపిస్తుంది.

# హైదరాబాద్ నుంచి బెంగళూరుకు ఫాక్స్ కాన్ షిఫ్ట్...?

**హైదరాబాద్:**

తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో 300 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. యాపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతున్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ఈ సంస్థ ప్లాంట్ ను ఇండియాలో పెట్టాలని అనుకుంది. యాపిల్ కూడా మేడిన్ ఇండియా యాపిల్ ఫోన్లను భారీగా తీసుకు రావాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఫాక్స్ కాన్ అనేక రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపింది. చివరికి కర్ణాటకలో 300 ఎకరాలు కొనుగోలు చేసినట్లుగా ప్రకటించింది. దీని కోసం అనుబంధ సంస్థ 'ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్' దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటకలో యాపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించారు. దాదాపు లక్ష మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. అయితే ఫాక్స్ కాన్ చైర్మన్ తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనూ సమావేశమయ్యారు. మార్చి రెండో తేదీన ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ సంస్థ చైర్మన్ యంగ్ లియూ భేటీ అయ్యారు. పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకున్నారు. లక్ష మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఆ తర్వాత ఏప్రిల్ 24వ తేదీన కొంగర కలాన్ వద్ద 250 ఎకరాలు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సంసిద్ధత తెలిపింది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిఎస్‌ఐఐసి) పార్క్‌లో సుమారు 186 ఎకరాలను రూ.196 కోట్లకు కొనుగోలు చేయాలని అనుకున్నట్లుగా ఫాక్స్ కాన్ ప్రకటించింది. కానీ ఆ కొనుగోలు ప్రక్రియపై ఎలాంటి అడుగు ముందుకు పడలేదు. హైదరాబాద్‌లో స్థలం కొనుగోలు చేయాలనుకున్న ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ లిమిటెడ్ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ చాంగ్ యి ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ . కానీ ఇంకా ఎలాంటి భూ లావాదేవీలు చేయలేదని తెలుస్తోంది. హఠాత్తుగా కర్ణాటకలో బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో దేవనహళ్లి దగ్గర మూడు వంద ఎకరాలు అనుబంధ సంస్థ ద్వారా కొనగోలు చేసినట్లుగా లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఫాక్స్ కాన్ తెలిపింది. బెంగళూరులో ల్యాండ్ కొనుగోలు చేసిన అనుబంధ కంపెనీ పేరు ఫాక్స్ కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ కంపెనీ ఈ స్థలం కొనుగోలు చేసింది. హైదరాబాద్‌లో ల్యాండ్ కొనాలనుకున్న ఫాక్స్ కాన్ అనుబంధ సంస్థ, బెంగళూరులో ల్యాండ్ కొన్న అనుబంధ సంస్థ రెండూ వేర్వేరు. అయితే హైదరాబాద్‌లో ల్యాండ్ తీసుకుంటారా లేదా.. ప్లాంట్ పెడతారా లేదా అన్నది కంపెనీనే ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికి బెంగళూరులో ఫాక్స్ కాన్ ల్యాండ్ కొన్నట్లు స్పష్టం కావడంతో.. అక్కడే యాపిల్ తయారీ యూనిట్ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# సీఎం కుటుంబానికి గుణపాఠం చెబుదాం

**-పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే**

**-సీఎం కొడుకును బర్తరఫ్ చేయాల్సిందే**

**-నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష పరిహారం ఇవ్వాల్సిందే**

**-అతి త్వరలో నిరుద్యోగులతో "మిలియన్ మార్చ్" నిర్వహిస్తాం**

**బండి సంజయ్ వ్యాఖ్యలు**

**హైదరాబాద్**

బీజేపీ నిర్వహించే "నిరుద్యోగ మార్చ్"తో సీఎం కుటుంబానికి గుణపాఠం కావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన బీజేపీ చేస్తున్న పోరాటాలతో గడీలు బద్దలు కావాలని, ఉద్యోగాలు ఇవ్వకపోతే ప్రభుత్వానికి ముప్పు వచ్చే ప్రమాదం ఉందనే భావన సీఎంకు కలిగేలా ఈనెల 11న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే 'నిరుద్యోగ మార్చ్' ద్వారా గర్జించాలని పిలుపునిచ్చారు. కాషాయ సైనికులంతా ఈ ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం ఉమ్మడి మెదక్ జిల్లా పోలింగ్ బూత్ కార్యకర్తలతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ మార్చ్ ద్వారా నిరుద్యోగులకు అండగా నిలవాలన్నదే లక్ష్యం. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలివచ్చి సక్సెస్ చేశారు. దేశవ్యాప్త చర్చ జరిగింది. కేసీఆర్ నిరంకుశ, నియంత విధానాలపై గర్జించి గాండ్రించాలి. ఆయా జిల్లాలకు ధీటుగా ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ నిరుద్యోగ మార్చ్ నిర్వహించాలి. ఉమ్మడి మెదక్ జిల్లా బీజేపీ అడ్డా కావాలి. పోలింగ్ బూత్ కార్యకర్తలంతా పెద్ద ఎత్తున హాజరు కావాల. కేంద్రం నిర్వహిస్తున్న పరీక్షల్లో ఎక్కడా అక్రమాలు, అవినీతి జరగడం లేదు. ఏటా క్రమం తప్పకుండా నోటీఫికేషన్లు ఇస్తూ షెడ్యూల్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆ పనిచేయడం లేదు? పేపర్ లీకేజీకి బాధ్యుడైన ఐటీ మంత్రి సీఎం కొడుకు ఎందుకు రాజీనామా చేయడం లేదు? అకమార్కులను కాపాడటానికే సిట్ విచారణ చేస్తున్నారే తప్ప ఇప్పటి వరకు నివేదిక ఎందుకు ఇవ్వలేదు? ఈ విషయాలన్నీ నిరుద్యోగులకు చెప్పాలి. రాబోయేది బీజేపీ ప్రభుత్వమే.అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామనే సంకేతాలను పంపాలి. ఎలాంటి తప్పిదాల్లేకుండా యూపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్ నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తాం.సీఎం కుటుంబానికి గుణ పాఠం అయ్యేలా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తాం. ఉమ్మడి మెదక్ జిల్లా తరువాత ఖమ్మం, ఆ తరువాత ఇతర ఉమ్మడి జిల్లాల్లో నిర్వహిస్తాం. అనంతరం అతి త్వరలో హైదరాబాద్ లో నిరుద్యోగులతో నిర్వహించే "మిలియన్ మార్చ్" గడీలు బద్దలు కావాలి. సీఎం కుటుంబానికి గుణపాఠం కావాలి. ఉద్యోగాలు ఇవ్వకపోతే ప్రభుత్వానికి ముప్పు వచ్చే ప్రమాదం ఉందనే ఆలోచన వచ్చేలా గర్జిద్దాం. పేపర్ లీకేజీ విషయంలో జరుగుతున్న సిట్ విచారణతో ప్రయోజనం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. అవినీతి ఆరోపణలొస్తే కొందరిని మంత్రి పదవి నుండి తప్పించిన కేసీఆర్ ఇయాళ లీకేజీకి కారణమైన ఐటీశాఖకు మంత్రి ఉన్న కొడుకును కేబినెట్ నుండి ఎందుకు బర్తరఫ్ చేయడం లేదు? వెంటనే ఆయను కేబినెట్ నుండి తొలగించాలి. అవినీతి కూపంలో కూరుకుపోయిన టీఎస్పీఎస్సీ కమిటీని రద్దు చేయాలి. నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని అన్నారు.

## బందరు డిఎస్పీగా వై మాధవరెడ్డి

**మచిలీపట్నం**

బందరు డిఎస్పీగా వై మాధవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అమలాపురం ఎస్డిపిఓ గా పనిచేస్తున్న మాధవరెడ్డిని బందరు బదిలీ చేస్తూ రాష్ట్ర డి జి పి ఉత్తర్వులు జారీ చేశారు. బందర్ డిఎస్పీగా పని చేస్తున్న మాసుం భాష ఇక్కడి నుండి బదిలీ కాగా ఆయన స్థానంలో మాధవరెడ్డి బాధ్యతలు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ పి జాషువా ను మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బందర్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డిని ఎస్పీ జాషువా అభినందించారు. బందర్ సబ్ డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, ఇతర సిబ్బంది డీఎస్పీకి ఘన స్వాగతం పలికారు.

## టిడ్కో ఇళ్లు ఇవ్వాలని అందోళన

**విజయవాడ**

రాజధాని అమరావతిలోని 5 వేల టిడ్కో ఇళ్లను పేదలకు వెంటనే ఇవ్వాలని కోరుతూ తాళ్లాయపాలెం టిడ్కో గృహ సముదాయాలు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ .బాబురావు, ఎం. రవి, లబ్ధిదారులు హాజరయ్యారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఐదేళ్లు గడిచినా ఇళ్లు ఇవ్వకుండా రాజధాని పేదలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. రాజధాని రైతులు, పేదల మధ్య చిచ్చు బెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాజధాని పేదలకు ఇళు ,, స్థలాలు ఇవ్వకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత

**ఎమ్మిగనూరు**

పట్టణాభివృద్ధి లో భాగంగా పట్టణంలోని 28వ వార్డు వెంకటాపురం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ నిర్వహించిన"ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి సహకారం అన్ని వార్డుల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బజారి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్. రఘు, వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి, డిఈఈ మనోహర్ రెడ్డి, ఏఇ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యాక్షులు రియాజ్ ఆహ్మద్, పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి బసరకొడు వీరేంద్ర, అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె. రాజశేఖర్, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత షాపు కూల్చివేత

**గన్నవరం**

టిడిపి నాయకులు పి. ఎసి.ఎస్ మాజీ అధ్యక్షుడు మాధల శ్రీనివాసరావు పురుగులు మందు షాప్ ను రెవిన్యూ అధికారులు కూల్చివేసారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదేమి కర్మ కార్యక్రమం లో భాగంగా గుడివాడ నుండి హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్తున్న చంద్రబాబు కి శ్రీనివాస రావు స్వాగతం ఫ్లాక్సీ లు కట్టిన విషయం తెలిసిందే. అది తట్టుకోలేని స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇరిగేషన్ అధికారులు,రెవిన్యూ అధికారులు పై ఒత్తిడి తెచ్చి పడగొట్టించాడని బాధితుడు అంటున్నారు. పడగొట్టే ముందు షాప్ కి అధి?కారులు నోటీస్ అంటించారు. పోలీసులు అండ తో దగ్గర ఉండి షాప్ జే.సి.బి సహాయం తో పడగొట్టించారు. శ్రీనివాసరావు పురుగులు మందు షాప్ దగ్గర వచ్చిన టిడిపి నాయకులు కొనకళ్ల నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇది కావాలని స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అధికారులూ అడ్డం పెట్టుకొని పడగొట్టించారు. గత 25 సంవత్సరాలుగా శ్రీనివాసరావు షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. టి.డి.పి పార్టీ అంటే చాలా అభిమానం శ్రీనివాసరావుకు. స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్రీనివాసరావుకు బెదిరింపులు కూడా వచ్చుయి.ఐనా పార్టీ మారకుండా శ్రీనివాసరావు ఉన్నాడు.అది తట్టుకోలేని స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్రీనివాసరావు షాప్ ను అధికారులు సహాయం తో పడకొట్టించాడు. రాబోయే కాలంలో ఈ స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కి గన్నవరం ప్రజలు బుద్ధి చెబుతారు అని అన్నారు.

## ఐశ్వర్య కుటుంబాన్ని పరామర్శించిన గుత్తా

**హైదరాబాద్**

అమెరికాలోని టెక్సాస్ లో జరిగిన దుండగుడి కాల్పుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా నేరెడుచర్లకు చెందిన తాటికొండ ఐశ్వర్య తల్లిదండ్రులను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. హైద్రాబాద్ సరూర్ నగర్ లోని నివాసంలో ఐశ్వర్య తండ్రి రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి నర్సిరెడ్డి దంపతులను ఓదార్చారు. ఐశ్వర్య కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. గుత్తా సుఖేందర్ రెడ్డి తో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్ రావు కూడా ఐశ్వర్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఈ నెల 12 నుంచి శ్రీలక్ష్మీ మహా యజ్ఞం

**విజయవాడ**

ఈ నెల 12 నుంచి శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహా యజ్ఞం జరుగుతుందని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధకారి శిరీష వెల్లడించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అష్టోత్తర శతకండాత్మక చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు రావాలని కోరారు.

ప్రజా తపన prajathapana.com

# అమరావతిలో కొత్త జోన్ రగడ

**విజయవాడ:**

హైకోర్టు ఆదేశాల తర్వాత అమరావతిలోని ఆర్5 జోన్‌లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే పనులు వేగవంతం చేసింది ప్రభుత్వం. మొత్తం 11వందల 34 ఎకరాలను ఈ జోన్ కోసం కేటాయించారు. వీటిల్లోనే పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తారు. ఒకవైపు లేఅవుట్ పనులు శరవేగంగా జరుగుతుంటే.. ఇంకోవైపు స్థానికుల నుంచి నిరసనలు తప్పడం లేదు.మంగళగిరి మండలం కురగల్లులో ఆర్5 జోన్ హద్దురాళ్లను స్థానికులు తొలగించారు. నిన్న కురగల్లుతోపాటు.. నవులూరు, యర్రబాలెం, నిడమర్రు, కృష్ణాయపాలెంలో అధికారులు పర్యటించి.. అక్కడ భూమిని చదును చేశారు. హద్దురాళ్లు పాతారు. త్వరలోనే అఖీఆం పరిధిలో కేటాయించిన ఈ భూముల్లో గుంటూరు, విజయవాడ పరిధిలోని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నది ప్రభుత్వం ఆలోచన. అయితే కురగల్లులో హద్దురాళ్లు తొలగించడంతో కలకలం రేగుతోంది.హైకోర్టు ఆదేశాలను స్థానిక రైతులు కొందరు ఇప్పటికే సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ప్రధాన పిటిషన్ ఇంకా పెండింగ్‌లో ఉంది. హైకోర్టు కూడా ప్రధాన పిటిషన్ తీర్పునకు లోబడే ఇళ్ల పట్టాల పంపిణీ ఉండాలని స్పష్టం చేసింది. ఈ మాటను పట్టుకునే ప్రభుత్వ తీరును తప్పుపడుతున్నారు స్థానికులు. విచారణ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగా.. ఇళ్ల పట్టాలు పంపిణీకి తొందరేముందనేది స్థానికుల వాదన. అయితే అమరావతిలో అందరికీ హక్కు ఉందని చెబుతూ? ఇళ్ల పట్టాల పంపిణీకి శరవేగంగా చర్యలు చేపడుతోంది ప్రభుత్వం.

### టీడీపీ మౌనం ఎందుకో

రాజధాని నిర్మాణం కోసం భూములు సేకరించిన ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై ప్రధాన ప్రతిపక్షం టీడీపీ పెదవి విప్పడం లేదు. రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో రైతుల అభ్యంతరాలను ఏపీ హైకోర్టు తోసిపుచ్చడంతో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్టీఆర్, గుంటూరుజిల్లాలకు చెందిన పలు నియోజక వర్గాల ప్రజలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించనున్నారు .రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన నిడమర్రు, కృష్ణాయపాలెం, కురగల్లు, ఐనవోలు, మందడం గ్రామాల్లో ఇళ్ల స్థలాల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 20 లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నారు. ఈ నెల 15లోగా పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైకోర్టు ఉత్తర్వుల మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల లబ్ధిదారులకు అయిదు గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి పనులు చేపడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 20వేల మందికి పైగా ఈ ప్రాంతంలో నివాస స్థలాలను కేటాయిస్తున్నారు.రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ళ స్థలాలుకేటాయించడానికి మూడేళ్ల క్రితమే ప్రభుత్వం ప్రతిపాదనలు చేసినా, రైతుల అభ్యంతరాలతో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తాయి. సుదీర్ఘ విచారణ తర్వాత రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల కేటాయింపుపై రైతుల అభ్యంతరాలను హైకోర్టు తోసిపుచ్చింది. తుది ఉత్తర్వులకు లోబడి ఇళ్ల స్థలాల కేటాయింపు ఉంటుందని కొద్ది రోజుల క్రితం ప్రకటించింది. ఈ వ్యవహారంపై రాజధాని ప్రాంత రైతులు సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించారు. ఇళ్ల స్థలాల కేటాయింపును నిలుపుదల చేయాలని కోర్టును ఆశ్రయించారు. వచ్చే వారం రైతుల పిటిషన్ విచారణకు రానుంది.ఆర్5 జోన్ వ్యవహారంపై టీడీపీ మౌనం వహిస్తోంది. ప్రభుత్వం రాజధాని గ్రామాల్లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి వేగంగా ఏర్పాట్లు చేస్తుంటే టీడీపీ నాయకులు మాత్రం ఈ వ్యవహారంతో తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రాజధాని వికేంద్రీకరణ విషయంలో రాజధాని ప్రాంత రైతుల వెన్నంటి నడిచిన తెలుగు దేశం పార్టీ, ఆర్5 జోన్ విషయంలో వెనక్కి తగ్గినట్టు కనిపిస్తోంది.పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపును టీడీపీ వ్యతిరేకిస్తుందనే ప్రచారం ఆ పార్టీకి చేటు చేస్తుందనే అనుమానంతో టీడీపీ నేతలు మౌనం వహిస్తున్నట్టు తెలుస్తోంది. హైకోర్టు తీర్పు తర్వాత ఏపీ మంత్రులు పెద్ద ఎత్తున టీడీపీ తీరుపై విమర్శలు గుప్పించారు. పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడకుండా టీడీపీ వివాదాలు సృష్టిస్తోందని ఏపీ మంత్రులు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు .మరోవైపు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని పేదలకు పెద్ద ఎత్తున రాజధాని ప్రాంతంలో కేటాయిస్తుండటం, రెండు జిల్లాల్లో ఏడెనిమిది నియోజక వర్గాలకు చెందిన ప్రజలకు ప్రభుత్వం ఇంటి స?థలాలు కేటాయిస్తుండటంతో టీడీపీ వ్యూహాత్మకంగా మౌనం వహిస్తోంది. ఎన్నికలకు ఏడాది ముందు ప్రజలకు లబ్ధి కలిగించే పథకాలను వ్యతిరేకిస్తే, ప్రజల్లో తమపై వ్యతిరేకత రావొచ్చని భయపడుతోంది. వైసీపీ నేతలు ఇళ్ల స్థలాల కేటాయింపుపై టీడీపీని తప్పు పడుతున్న తమకేమి సంబంధం లేనట్టు టీడీపీ మౌనం వహిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో లోపాలను ఎండగట్టడానికి పరిమితం కావాలని టీడీపీ భావిస్తోంది.అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపును టీడీపీ వ్యతిరేకిస్తే, వైసీపీ చేసే విమర్శలు ఊతమిచ్చినట్టేనని టీడీపీ భావిస్తోంది. అమరావతి ప్రాంతం ఓ వర్గానికి సంబంధించిన ప్రాంతంగా వైసీపీ ఆరోపిస్తోంది. ఆ ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కూడా అంగీకరించడం లేదని వైసీపీ విమర్శిస్తోంది. ఇప్పుడు ఇళ్ల స్థలాల కేటాయింపును వ్యతిరేకిస్తే వైసీపీ ప్రచారాన్ని నిజం చేసిఃనట్లు అవుతుందనే ఉద్దేశంతోనే టీడీపీ సైలెంట్ అయినట్లు కనిపిస్తోంది.

# జోస్యాలతో..తెలంగాణ లగడపాటి

**హైదరాబాద్:**

గోనె ప్రకాష్ రావు తెలంగాణకు చెందిన నేత. ఏ పార్టీలో ప్రస్తుతం లేరు. ఆయన మరో లగడపాటి రాజగోపాల్ గా తయారయ్యారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఆయనను అడిగింది లేదు.. పెట్టింది లేదు.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాత్రం జోస్యం చెబుతున్నారు. తాను నివాసం ఉంటున్న తెలంగాణ రాజకీయాల జోలికి మాత్రం గోనె వెళ్లడం లేదు. గోనె ప్రకాష్ రావు ఒకప్పుడు రాజకీయ అంచనాలు చెబుతుండే వారు. అలా నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆప్తుడిగా మారి ఆర్టీసీ ఛైర్మన్ పదవిని సంపాదించుకోగలిగారు.. గోనె ప్రకాష్‌రావు 1983లో పెద్దపల్లి నియోజకవర్గం నుండి సంజయ్‌విచార్‌మంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గీట్ల ముకుందారెడ్డి 6427 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన ఆరునెలలకు తన పదవికి రాజీనామా చేశాడు. అంతకు మించి ఆయన రాజకీయాల్లో రాణించింది లేదు. తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. వైఎస్ మరణం తర్వాత కొంతకాలం వైసీపీలో పనిచేశారు. అయితే రాష్ట్ర విభజన జరగడంతో ఆయన ఇప్పుడు విశ్లేషకుడి అవతారమెత్తారు. కాకుంటే ఎక్కడ లేని రాజకీయాలు ఆయనకు కావాలి. ఆయనకు అక్కర లేని విషయాల్లోనూ తలదూర్చడం ఆయనకు అలవాటు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ తెలంగాణ నేతగా ఉండి తెలంగాణ రాష్ట్రం రాదని చెప్పిన నేత గోనె ప్రకాష్ రావు. ఆయన మాటలకు ఎంత విలువ ఉంటుందో అందరికీ తెలిసిందే. 2004 తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో కరీంనగర్ నుంచి కేసీఆర్ గెలవరని చెప్పిన గోనె ప్రకాష్‌రావు ఆ తర్వాత రెండున్నర లక్షల మెజారిటీతో కేసీఆర్ గెలవడంతో ఆయన రాజకీయ నేతల్లో విశ్వాసాన్ని కోల్పోయారు. ప్రస్తుతం ఆయన ఆశ్రమంలో ఉంటున్నారు. అక్కడ ఉంటూనే ఏపీ రాజకీయాల్లో వేలు పెడుతున్నారు. అందులో తప్పేమీ లేదు కాని, ఎలాంటి శాస్త్రీయత లేకుండా చెప్పడమే గోనెపై సోషల్ మీడియాలో పార్టీ క్యాడర్ ఫైర్ అవుతుంది.. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీదే అధికారమని తెలిపారు. జనసేన, టీడీపీకి కలిపి 150 సీట్లు వచ్చే అవకాశం ఉందని గోనె ఆశ్రమంలో కూర్చుని అంచనా వేశారు. ఒంటరిగా టీడీపీకే 100 సీట్లు వస్తాయని కూడా చెప్పారు. జగన్ రెడ్డి జైలుకు వెళ్లే అవకాశమే లేదని, జగన్ కోర్టులో కేవలం జరిమానాలు మాత్రమే కడతారంటూ మరో జోస్యం కూడా చెప్పారు. ఇటీవల మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి టీడీపీలోకి వెళతారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కిన గోనె తనను ఎవరూ పట్టించుకోవడం లేదని ఇలాంటి సర్వేలు చేస్తున్నారా? లేదా ఊసుపోక లెక్కలు చెబుతూ కాలం గడిపేస్తున్నారా? అన్నది కాలమే తేల్చాల్సి ఉంది. కానీ గోనె మాటలను ఎవరూ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నది అన్ని పార్టీల నేతలు చెబుతున్న విషయం.

# కమలంలో ఏం జరుగుతోంది

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న పార్టీ నేతలకు బయటకు పంపాలనే చూస్తుంది. ఎన్నికల ముందే వీరిని వదిలించుకోవాలని చూస్తుంది. పార్టీలో ఉంటూ కోవర్టులుగా ఉన్న వీరిని వీలయినంత త్వరగా పార్టీ నుంచి బయటకు పంపడమే మేలని భావిస్తుంది. ఇప్పటికే ఇద్దరు బీజేపీ నేతలకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి షోకాజ్ నోటీసులు అందాయి. వీటికి సమాధానం చెప్పిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయిస్తుంది. కర్ణాటక ఎన్నికల ప్రచారం పూర్తి కావడంతో వీరి వ్యవహారాన్ని అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల ఒక న్యూస్ ఛానల్‌లో విశాఖ బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రస్తావన, బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదని మోదీకి తాను చెప్పానని చెప్పడం వంటి కారణాలపై ఆయన సంజాయిషీని కోరింది. అయితే తాను గతంలో మోదీకి ఒంటరిగా వెళితే బీజేపీకి ఏపీలో ఒక్క సీటు కూడా రాదని లేఖ రాశానని విష్ణుకుమార్ రాజు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. అయితే దీనిపై రాష్ట్ర నాయకత్వం కూడా కేంద్ర నాయకత్వమే చర్యలు తీసుకునేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. త్వరలోనే విష్ణుకుమార్ రాజును పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశాలున్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది.ఇక మరో కీలక నేతకు కూడా బీజేపీ రాష్ట్ర నాయకత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్‌కు ఈ నోటీసులు జారీ చేసింది. నారా లోకేష్ కర్నూలు నగరంలో పాదయాత్ర చేస్తుండగా ఆయనకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీజీ వెంకటేష్ ఫొటో ఉండటంపై వివరణ కోరింది. టీజీ వెంకటేష్ బీజేపీలో ఉండగా, ఆయన కుమారుడు టీజీ భరత్ మాత్రం కర్నూలు టీడీపీ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. అయితే బీజేపీలో ఉంటూ టీడీపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న విమర్శలు వినిపిస్తుండటంతో ఈ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది ఇక ముందు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఒకే కుటుంబంలో ఉండేవారు ఒకే పార్టీలో ఉండేలా తీర్మానం చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. అలా తీర్మానం చేస్తే ఉన్నవాళ్లు ఉంటారు.. ఇష్టం లేని వాళ్లు పార్టీ నుంచి వారంతట వాళ్లు వెళ్లిపోతారని భావిస్తున్నారు. జమ్మలమడుగులోనూ ఆదినారాయణ కుటుంబంలో కొందరు టీడీపీలోనూ, ఆదినారాయణ రెడ్డి బీజేపీలోనూ కొనసాగుతున్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కలసి పనిచేస్తాయని ఇటీవల వ్యాఖ్యానించిన ఆదినారాయణరెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. వీరందరిపై చర్యలు తీసుకునే దిశగా పార్టీ నాయకత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర నాయకత్వం నుంచి అనుమతి తీసుకుని త్వరలోనే ఈ ముగ్గురిపై వేటు పడే అవకాశాలున్నాయి.

### నాకు నోటీసులా

సోము వీర్రాజు షోకాజ్ కు మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ స్పందించారు. తన కుటుంబ సభ్యులు టీడీపీలో ఉన్నారని, అది అందరికీ తెలుసునని టీజీ అన్నారు. కొత్తగా సోము వీర్రాజు నోటీస్ ఇచ్చేది ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తనకు షోకాజ్ నోటీసు ఇవ్వడం హాస్యాస్పదమని టీజీ వెంకటేష్ కొట్టిపారేశారు. మరి దగ్గుబాటి సంగతేంటో? అలాగయితే దగ్గుబాటి పురంధరేశ్వరి బీజేపీ నుండి పోటీ చేసిందని, దగ్గుబాటి వెంకటేశ్వర రావు వైసీపీ నుండి పోటీ చేశారన్న విషయాన్ని టీజీ వెంకటేష్ గుర్తు చే?శారు. దగ్గుబాటి పురంధరేశ్వరికి ఒక న్యాయం, తనకో న్యాయమా అంటూ ఆయన ప్రశ్నించారు. షోకాజ్ నోటీసులకు భయపడేది లేదని వెంకటేష్ అన్నారు.

# రోడ్డుపై లారీల కోసం రైతుల తిప్పలు

**నల్గొండ:**

తెలంగాణలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఓ వైపు అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట దెబ్బతినగా.. పంటను అమ్ముకున్నాక కూడా రైతులకు అవస్థలు తప్పడం లేదు.. అంటే మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు ఉంది ప్రస్తుతం రాష్ట్రంలోని రైతుల పరిస్థితి. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం అకాల వర్షాల నుంచి కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు కాపలా కాస్తున్నారు. అయితే లాస్ట్ కు పంటను అమ్మిన తర్వాత కూడా రైతన్నలకు తిప్పలు మాత్రం తప్పడం లేదు.తాజాగా సూర్యాపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు.. ఆ తర్వాత వాటిని మిల్లులకు తీసుకెళ్లడం లేదు.. లారీల కొరత వల్లే ఈ సమస్య తలెత్తింది. దీంతో తమ పంటను అమ్ముకున్నా.. కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉంచే పరిస్థితి నెలకొందని రైతులు బాధపడుతున్నారు. ఈ సమయంలో వర్షం కానీ పడితే అమ్ముకున్న పంటంతా తడిసిపోతుందని వారు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులే స్వయంగా లారీలను వెతుక్కునే పనిలో పడ్డారు. మిల్లర్లు పంపే లారీ కోసం పడిగాపులు పడలేక.. రోడ్డుపై ఉన్న లారీ యజమానులను, డ్రైవర్లను వేడుకుంటున్నారు.లారీల కొతరపై సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోక పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో సగానికి సగం పంట నష్టపోయామని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు పంటను అమ్ముకున్న తర్వాత కూడా తమకు కష్టాలు తప్పడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరుగాలం కష్టపడి, వేలు ఖర్చు పెట్టి పండించిన పంటకు.. చివరకు కనీసం పెట్టుబడైనా వస్తుందో లేదోనని అన్నదాతలు దిగులు చెందుతున్నారు.

# భద్రాద్రి రామయ్య భూములను కాపాడుతాం

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**భద్రాద్రి:**

భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం లక్ష్మీతాయారు అమ్మవారి ఆలయంలో వారికి పండితులు వేదాశీర్వచనం అందించారు. పూజారులు, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు రాములవారి క్షేత్రానికి వచ్చిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వేద పండితులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెంట ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ.... పురుషోత్త పట్నంలోని భద్రాచలం సీతారామచంద్ర స్వాముల వారి ఆస్తులు.. మాన్యాలు రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఆక్రమణల నుంచి భుములను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే అక్కడ ఆక్రమ కట్టడాలను కూల్చివేయడం జరిగిందని వెల్లడించారు.
మరోవైపు భద్రాద్రి ఆలయ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.

# లైంగికదాడికి యత్నించిన సవతి తండ్రిపై కూతురు దాడి

**పేట్ బషీరాబాద్**



కండ్లకోయ లో నివాసముంటున్న ఒరిస్సాకు చెందిన జయశ్రీనాయక్ అనే మహిళ కు పద్మనాభనాయక్ అనే వ్యక్తి తో సహజీవనం చేస్తుంది.గత మూడు నెలల జయశ్రీనాయక్ మొదటి భర్త కూతురు (17) తల్లి ఉంటున్న ప్రాంతానికి వచ్చింది. ఈ క్రమంలో సవతి తండ్రి చేష్టలు నచ్చేవి కాదు. పలుమార్లు హెచ్చరించింది. అయినా తీరు మారక పోవడంతో ఈ నెల 8న మధ్యాహ్నం సమయంలో జయశ్రీనాయక్ డ్యూటీకి వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న వరసకు కూతురైన ఆమె వద్దకు పద్మనాభనాయక్ ఫుల్ గా మద్యం సేవించి వచ్చి లైంగికదాడికి యత్నించాడు. ఈ క్రమంలో ఆ అమ్మాయి తనుకు తాను రక్షించికునేందకు వరకు ఉండే కడి (కర్ర)తో తలపై దాడి చేసింది. దీంతో అక్కడికక్కడే పడిపోవడంతో మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన జయశ్రీనాయక్కు తన కూతురు జరిగిన విషయం చెప్పుకుంది. చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ దర్యాప్తు చేస్తున్నారు.

# నాదెండ్ల స్థానంలో నాగబాబు

**గుంటూరు:**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన సోదరుడు నాగబాబును పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఇన్నాళ్ల తర్వాత నాగబాబును ఎందుకు నియమించారన్న దానిపై చర్చ జరుగుతుంది. ప్రధానంగా కాపు సామాజికవర్గంలో ఉన్న అసంతృప్తిని పారదోలేందుకు జనసేనాని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ఇప్పటి వరకూ పార్టీలో పవన్ నెంబర్ వన్ అయితే.. నెంబర్ టూగా నాదెండ్ల మనోహర్ ఉన్నారు. ప్రతి జిల్లాలో నాదెండ్ల తిరుగుతూ పార్టీ క్యాడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. పవన్ కల్యాణ్ వరస సినిమాలతో బిజీగా ఉండటంతో అంతా నాదెండ్ల తానే అయి చూసుకుంటున్నారు. జిల్లాలకు వెళ్లి మరీ సమావేశాలు జరిపి క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు.దీంతో పవన్‌పై ఒక ముద్ర పడింది. పార్టీని నాదెండ్లకు పూర్తిగా వదిలిపెట్టడం తోనే టీడీపీకి పొత్తుల రూపంలో దగ్గర చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో నిజం లేకపోవచ్చు. నాదెండ్ల టీడీపీతో పొత్తు పెట్టుకోవాలని సలహా ఇచ్చి ఉండవచ్చు. ఇచ్చి ఉండకపోవచ్చు. కానీ పవన్ కల్యాణ్‌ను పొత్తుల విషయంలో నాదెండ్ల తప్పుదోవ పట్టిస్తున్నారన్నది మాత్రం క్యాడర్‌లో బలంగా ఉంది. ముఖ్యంగా కాపు సామాజికవర్గంలో కూడా మెజారిటీ అభిప్రాయం ఇలాగే వినపడుతుంది. గతంలో నాదెండ్ల కారణంగా అనేక మంది నేతలు జనసేనకు దూరమయ్యారన్న విమర్శలు కూడా ఇందుకు తోడయ్యాయి. అందుకే నాగబాబును పార్టీలో తన తర్వాత స్థానంలో ఉండేలా పవన్ జాగ్రత్త పడ్డారంటున్నారు. నిజానికి పార్టీ పెట్టిన తర్వాత నమ్మకమైన మిత్రుడిగా పవన్ వెంట ఉన్నది నాదెండ్ల మాత్రమే. గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే విషయంలోనూ నాదెండ్ల నోరు మెదపలేదంటారు. కానీ 2019 ఎన్నికలు పూర్తయిన వెంటనే బీజేపీతో సత్సంబంధాలు నెరపాలన్న నాదెండ్ల సలహాను కూడా పవన్ పాజిటివ్‌గా తీసుకున్నట్లు చెబుతారు. దీనికి తోడు పవన్ కు మోదీ అంటే అమితమైన ఇష్టం కావడంతో పొత్తు సులభంగా మారింది. రాజధాని అమరావతి విషయంలోనూ పవన్ మనసు మారడానికి నాదెండ్ల కారణమని చెబుతారు. తొలి నాళ్లలో రాజధాని అమరావతిని వ్యతిరేకిస్తూ పవన్ అనేక ప్రకటనలు చేశారు. ఆ తర్వాత ఛేంజ్ కావడం వెనక మనోహర్ మంత్రాంగం ఉందంటారు. నాదెండ్ల మనోహర్‌కు రాజకీయంగా కొంత అవగాహన ఉండటంతో పవన్ ఆయనను నమ్ముతారంటారు. నాదెండ్ల విషయంలో ఎవరు ఏమి చెప్పినా పవన్ వినరన్నది జనసేన నేతలు చెప్పే మాట. అలా అందరూ చెప్పినవీ నమ్మితే ఇక పార్టీని ఎలా నడుపుతారు? ఎవరో ఒకరు సాయం ఉండాలి కదా? అన్నది పవన్ నుంచి వినపడుతున్న ప్రశ్న. నాదెండ్ల తనను మోసం చేసే వ్యక్తి కాదని, కొంత నిజాయితీ, ముక్కుసూటితనం ఉన్న నేత అని పవన్ ఇప్పటికీ నమ్ముతారు. అందుకే వేదికపై రెండు కుర్చీలుంటే. ఒకటి తనది. మరొకటి నాదెండ్లది అవుతుంది. కానీ ఇప్పుడు వేదికపై మూడో కుర్చీ వేసేశారు పవన్ కల్యాణ్. సొంత సామాజికవర్గంలో నాదెండ్ల పేరు నానుతుండటంతో నాగబాబుకు కీలక పదవి ఇచ్చారంటారు. మరి ఇప్పుడు జనంలో తిరగడం, క్యాడర్‌లో జోష్ నింపడం నాగబాబు వంతుగా మారింది. మరి నాగబాబు ఇందులో ఎంత మేర సక్సెస్ అవుతారన్నది చూడాల్సి ఉంది.

# బీజేపీ, వైసీపీ సం'బంధం'...

**విశాఖపట్టణం:**

ప్రత్యర్థుల్ని ఇరుకున పెట్టడం, రాజకీయంగా పై చేయి సాధించడమే లక్ష్యంగా ఏపీలో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో ఏపీలో వైసీపీ–బీజేపీ బంధంపై సోషల్ మీడియాలో సరికొత్త ప్రచారం మొదలైంది. ఏపీలో బీజేపీకి వైఎస్సార్సీపీ బి టీమ్‌గా వ్యవహరిస్తుందనే అర్థం వచ్చేలా కాంపెయిన్ మొదలుపెట్టారు. కాషాయపార్టీలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారనే అర్థం వచ్చేలా ముఖ్యమంత్రి క్యారికేచర్‌లను రాజకీయ ప్రత్యర్థులు జోరుగా సర్క్యులేట్ చేస్తున్నారు. ఏపీలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తోంది. నాలుగేళ్లలో అడపాదడపా కేంద్రమంత్రులు, బీజేపీ నాయకులు ఏపీ ప్రభుత్వం విమర్శలు గుప్పించినా కేంద్రంతో వైసీపీ ప్రభుత్వ సంబంధాలను ప్రభావితం చేయలేక పోయాయి. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో వైసీపీకి ఎలాంటి దోస్తీ లేదు. తమ బంధం కేవలం రాష్ట్ర ప్రయోజనాలకే పరిమితం అని కొద్ది నెలల క్రితం విశాఖలో జరిగిన ప్రధాని పర్యటనలో వేదికపై ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఏపీలో బీజేపీతో వైఎస్సార్సీపీకి ఉన్న బంధం ఏమిటనేది చాలా మందికి క్లారిటీ లేదు. అదే సమయంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షం కాకపోయినా వైసీపీని బీజేపీ ఎందుకు ఊపేక్షిస్తుందనే అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించినా అవి తాత్కలికమే. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టే పరిస్థితి నాలుగేళ్లలో ఎప్పుడూ బీజేపీ కల్పించలేదు. 2019లో ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలని బీజేపీ భావించింది. రెండో స్థానంలో ఉన్న టీడీపీ నుంచి వీలైనంత మంది నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని భావించింది. అదే సమయంలో జనసేనతో స్నేహం, కాపులకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించి ప్రధాన కులానికి తాము రాజకీయ ప్రత్యామ్నయం అవుతావనే సందేశాన్ని జనాల్లోకి పంపాలని భావించింది. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా బీజేపీ అనుకున్నట్టు ఏపీలో ఆ పార్టీ బలోపేతం కాలేదు. అదే సమయంలో 2018కు ముందు బీజేపీ నుంచి దూరమైపోయిన టీడీపీ, బీజేపీకి దగ్గరయ్యేందుకు చేయని ప్రయత్నాలు లేవు. ఇవి కూడా పెద్దగా ఫలించలేదు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకునే విషయంలో కొంత ఊగిసలాట వైఖరి ప్రదర్శించిందనే విమర్శలు కూడా ఉన్నాయి. టీడీపీకి దగ్గరయ్యే విషయంలో బీజేపీ కేంద్ర నాయకత్వంలో స్పష్టత ఉన్నా, వైసీపీ విషయంలోనే ఆ పార్టీ వైఖరి అంతు చిక్కడం లేదు.ఈ క్రమంలో ఏపీ సిఎం జగన్మోహన్ రెడ్డికి బీజేపీ ముద్ర వేసే ప్రయత్నాలు రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్నారు. కాషాయ పార్టీలో? లేకపోయినా జగన్ కాషాయ దళంతో అంటకాగుతున్నారని సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జగన్ ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ఏపీలో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలలో వైసీపీ గట్టి పట్టు ఉంది. కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయక ఓటు బ్యాంకులుగా ఉన్న వర్గాలన్ని 2009 తర్వాత పూర్తిగా వైసీపీ వైపు మళ్లాయి. అయా వర్గాల్లో చీలిక తీసుకురావడానికి జగన్మోహన్ రెడ్డి ప్రత్యర్థులు ఈ తరహా ప్రచారాలకు తెర తీశారు.బీజేపీ తమ మిత్ర పక్షమనో, బీజేపీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామనో వైసీపీ చెప్పడం లేదు. అదే సమయంలో ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వకుండా ఉండటానికి బీజేపీ కూడా తమతో చేరాలని టీడీపీ–జనసేన కోరుకుంటున్నాయి. దీనికి బీజేపీ అంగీకరిస్తుందో లేదో కూడా తెలీదు. ప్రభుత్వ వ్యతిరేక జట్టులో సిపిఐ కూడా ఉంది. జనసేన–బీజేపీల మధ్య ఉన్న రాజకీయ అవగాహనకు ఈ కొత్త బంధాలు ఎలా సానుకూలిస్తాయనే సందేహం కూడా ఉంది. ఈ లోపు బీజేపీ "బీ " టీమ్‌గా వైసీపీకి ముద్ర వేసే ప్రయత్నాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**బెంగళూరు,:**

ముక్కోణపు పోటీలో పార్టీలు పూర్తి మెజార్టీ సాధించలేకపోతున్నాయా? అసలు కర్నాటకలో ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయడం ఏ సీఎంకు అయినా కష్టమేనా? కన్నడ ఓటర్ల ఆత్రుతే దీనికి కారణమా?కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ రాష్ట్రంతో పాటు మరే చోట ఎన్నికలు జరగడం లేదు కాబట్టి అందరి దృష్టి ఆ రాష్ట్రంపై ఉంటుంది. అదే సమయంలో కన్నడ ఓటర్లకు ఒక విశిష్ఠ లక్షణం ఉంది. గడిచిన 38 ఏళ్లుగా వాళ్లు ఏ ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోలేదు. ఎంతో బాగా పరిపాలన సాగించామని చెప్పుకున్న పార్టీలను కూడా కన్నడ ఓటర్లు తిరస్కరించారు. 1985 తర్వాత ఇంత వరకు అక్కడ ఏ పార్టీ వెంట వెంటనే ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేదంటే అర్థం చేసుకోవచ్చు కన్నడ ఓటర్ల మనోగతాన్ని. కర్నాటకలో తొలి కాంగ్రెస్సేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే. 1983 నుంచి 1985 వరకు ఆయన మైనార్టీ ప్రభుత్వాన్ని నడిపిన రామకృష్ణ హెగ్డే 1984 లోక్‌సభ ఎన్నికల్లో పరాభవం ఎదురవడంతో తన ప్రభుత్వాన్ని రద్దు చేశారు. 1985లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కన్నడ ఓటర్లు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఆ తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఓటర్లు తిరస్కరిస్తూనే ఉన్నారు.దానికి మరో కారణం కూడా లేకపోలేదు. 1990 తర్వాత మూడు పార్టీలు ఎన్నికల బరిలో నిలుస్తుండటంతో సింగిల్ పార్టీ అధికారంలోకి రావడం కష్టతరంగా మారింది. దీనికి ఇంకో కారణాన్ని కూడా ఎన్నికల విశ్లేషకులు జోడిస్తారు కన్నడ ఓటర్లు వివేకవంతులే కాదు, అత్రుతపరులు, డిమాండ్ చేసేవారన్నది ఎన్నికల విశ్లేషకుల అభిప్రాయం. కాబట్టి వారి ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయని విశ్లేషిస్తున్నారు. భౌగోళికంగా కూడా కర్నాటకలోని మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ విస్తరించి ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ దాదాపు రాష్టమంతా విస్తరించి ఉంది. బీజేపీ ప్రాబల్యం ఉత్తర కర్నాటక, మధ్య కర్నాటకలో ఎక్కువ. ఈ ప్రాంతాల్లో లింగాయత్‌ల సంఖ్య ఎక్కువ. కర్నాటకలో బీజేపీ అధికారంలోకి రావడంలో లింగాయత్ ఓట్లు కీలకంగా నిలిచాయి. అటు జేడీఎస్ పార్టీకి పాత మైసూరు ప్రాంతంలో గట్టి పట్టుంది. అక్కడ ఆ పార్టీకి పట్టుగొమ్మలుగా నిలిచే వొక్కలిగల సంఖ్య ఎక్కువ. రాష్ట్రమంతా విస్తరించి ఉన్న కాంగ్రెస్ ఎక్కువ ఓట్లు సాధిస్తోంది, అదే సమయంలో మిగిలిన పార్టీలు ఎక్కువ సీట్లు గెలుస్తున్నాయి.మరో వైపు మొత్తం కర్నాటక చరిత్రలో ఇప్పటి వరకు ముగ్గురు ముఖ్యమంత్రులు మాత్రమే ఐదేళ్లు పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. మొదటివారు నిజలింగప్ప, రెండో సీఎం దేవరాజ్ అర్స్. ఆ ఘనత సాధించిన మూడో సీఎం సిద్దరామయ్య.

# మైలేజీ లెక్కల్లో టీ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్:**

సరూర్‌నగర్ యువ సంఘర్షణ సభ. యువత, నిరుద్యోగులను ఆకర్షించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ బహిరంగ సభ. పైగా ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరైన మీటింగ్. టీకాంగ్రెస్ లీడర్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన ఈ సభ సక్సెస్ అయ్యిందా?. కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ నింపిందా?. తెలంగాణ యువతకు భరోసా ఇవ్వగలిగిందా? అంటే గాంధీభవన్ వర్గాలు కూడా ఆన్సర్ చెప్పలేని పరిస్థితి. ప్రియాంక సభతో కాంగ్రెస్‌కి మైలేజ్ వచ్చిందా?, తెలంగాణ ప్రజలను కొంచెమైనా ఆకట్టుకోగలిగారా! అంటే నీళ్లు నమలాల్సిన పరిస్థితి. జనం సంగతి పక్కన పెడదాం, అసలు కాంగ్రెస్ శ్రేణుల్లోనే నిరుత్సాహం కనిపిస్తోంది. వరంగల్ సభలో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటిస్తే, ఇప్పుడు సరూర్‌నగర్ మీటింగ్‌లో యూత్ డిక్లరేషన్ అనౌన్స్ చేశారు ప్రియాంక. ఒకరకంగా ఇద్దరూ మేనిఫెస్టోనే ప్రకటించారు. అయితే, ప్రియాంక విషయంలో వచ్చారు, మాట్లాడారు, వెళ్లిపోయారు అన్నట్టుంది. అంతకంటే ఇంకేముంది అనే మాట కాంగ్రెస్ వర్గాల నుంచే వినిపిస్తోంది. ప్రియాంక తెలంగాణకు వచ్చి–వెళ్లినా పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకయారనేది ఇన్‌సైడ్ నుంచి వస్తోన్న గుసగుసలు. అయితే, సరూర్‌నగర్ సభలో సుమారు 25 నిమిషాలు ప్రసంగించిన ప్రియాంక గాంధీ? ఃఖీా ప్రభుత్వాన్ని ఎండగ డుతూనే, కాంగ్రెస్ అధికారం లోకొస్తే ఏం చేస్తుందో చెప్పుకొచ్చారు. ఏ ఒక్క హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు ప్రియాంక. ఃాఖీాఅ పేపర్లు లీక్ చేసి యువత జీవితాలతో ఆడుకున్నారని, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యూత్ డిక్లరేషన్ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతామన్నారు. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగాల భర్తీ, అమరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలనెలా 25వేల పెన్షన్ ఇస్తామన్నారు. కేవలం హామీ ఇవ్వడమే కాదు, అమలు విషయంలో తామంతా జవాబుదారీగా ఉంటామన్నారు ప్రియాంక.సరూర్‌నగర్ సభకు ప్రియాంక కనీసం గంట కూడా టైమ్ కేటాయించలేదంటున్నారు. పైగా ఆమె ఉన్న సమయంలో కేవలం ఇద్దరికి మాత్రమే ప్రసంగించే ఛాన్స్ దక్కింది. అందులో ఒకరు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, మరొకరు సీఎల్పీ నేత భట్టివిక్రమార్క. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డికి మాట్లాడే అవకాశం రాలేదు. ఇక, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ లాంటి సీనియర్ లీడర్లు డుమ్మా కొట్టడం సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, పైగా సోనియాగాంధీ కుమార్తె, రాహుల్ సోదరి హైదరాబాద్ వస్తే, సభకు హాజరుకాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక తెలంగాణ ప్రజానీకంపై ఇంపాక్ట్ చూపించారా? లేదా?. యువతను ఆకట్టుకునే స్పీచ్ ఇచ్చారా? లేదా? అనే సంగతి పక్కన బెడితే, సరూర్‌నగర్ వేదికగా ఎన్నికల శంఖరావాన్ని మాత్రం పూరిం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం, అలా చేయకపోతే నిగ్గదీసి అడగండి అంటూ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఓవరాల్‌గా ప్రియాంకగాంధీ సరూర్‌నగర్ సభలో కాంగ్రెస్ శ్రేణుల నుంచే భిన్నస్వరాలు వినిపించాయి. ఏదో హడావిడి ప్రోగ్రామ్‌గా చేశారంటూ మాట్లాడుకోవడం కనిపించింది. రాహుల్ వరంగల్ డిక్లరేషన్‌కి వచ్చిన మైలేజ్ సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్‌కి రాలేదంటున్నారు. దాంతో, మైలేజ్ సంగతి దేవుడెరుగు? మైనస్ కాకుండా ఉంటే చాలనే మాట వినిపిస్తోంది.

# విస్కీకే మొదటి ఓటు వేస్తున్న భారతీయులు

**హైదరాబాద్:**

భారతదేశ ప్రజలు గత కొన్ని నెలలుగా ద్రవ్యోల్బణం తాకిడిని ఎదుర్కొంటున్నారు. ఆహార పదార్థాల నుంచి నిత్యావసరాల వరకు అనేక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో, ప్రజలు నిత్యావసరాల కొనుగోళ్లను కూడా తగ్గించుకున్నారు. అయితే, మద్యం విషయంలో మాత్రం ద్రవ్యోల్బణం గురించి అసలు పట్టించుకోలేదు. గత ఆర్థిక సంవత్సరంలో (2022–23), అనేక ఆహార పదార్థాల ధరలతో పాటు ఆల్కహాల్ రేట్లు కూడా పెరిగినా, మద్యం ప్రియులను అది ప్రభావితం చేయలేదు. మందుబాబులు ఎక్కువ డబ్బు చెల్లించి మరీ బాటిళ్లు కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ప్రజలు దాదాపు 400 మిలియన్ కేసుల మద్యాన్ని కొనుగోలు చేశారని ఎకనమిక్ టైమ్స్ తన రిపోర్ట్‌లో రాసింది. సగటున తీసుకుంటే, 2022–23 ఆర్థిక సంవత్సరంలో, మద్యం ప్రియులు 4.75 బిలియన్ల 750 ఎశ్రీ బాటిళ్లను కొనుగోలు చేశారు. విస్కీ అయినా, రమ్ అయినా, బ్రాందీ అయినా, జిన్ అయినా, ఓడ్కా అయినా... అన్ని రకాల మద్యం విరివిగా అమ్ముడైందని విక్రయాల లెక్కలు చెబుతున్నాయి. వీటితో పాటు ప్రీమియం బ్రాండ్స్, అంటే అధిక ధరల మద్యం విక్రయాలు కూడా ఎక్కువగానే జరిగాయి.గణాంకాల ప్రకారం, 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు, దేశవ్యాప్తంగా 39.5 కోట్ల మద్యం కేసుల విక్రయాలు నమోదయ్యాయి, ఏడాది క్రితం ఇదే కాలంతో పోలిస్తే ఇది 12 శాతం ఎక్కువ. 2018–19లో దేశవ్యాప్తంగా దాదాపు 35 కోట్ల మద్యం కేసులు అమ్ముడయ్యాయి. ఆ మద్యం అమ్మకాల రికార్డు 4 సంవత్సరాల తర్వాత బద్ధలైంది.గత ఆర్థిక సంవత్సరంలో, మందు బాబులు 40 మిలియన్ కేసులను అదనంగా కొనుగోలు చేశారు, విక్రయాల రికార్డును 400 మిలియన్ కేసులకు తీసుకెళ్లారు.గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు అన్ని మద్యం కంపెనీలు తమ ఉత్పత్తుల ధరలు పెంచాయి. ఇటీవలి కాలంలో ఎప్పుడూ లేనివిధంగా 2022–23 మధ్యకాలంలో భారతదేశంలో ధరలు పెరిగాయని ప్రముఖ మద్యం కంపెనీ పెర్నోడ్ రికార్డ్ అధికారి గత నెలలో విశ్లేషకుల కాల్‌లో తెలిపారు. ఇలా, కాలం గాని కాలంలో రేట్లు పెంచినా కస్టమర్ల నమ్మకం మాత్రం చెక్కుచెదరలేదు. రాబోయే కాలానికి సంబంధించి భారతీయ మార్కెట్‌పై చాలా అంచనాలను ఆ అధికారి వ్యక్తం చేశాడు. పెర్నోడ్ రికార్డ్ కంపెనీ, మన దేశంలో ఎంట్రీ లెవల్ రాయల్ స్టాగ్ విస్కీని విక్రయిస్తుంది. ప్రీమియం విభాగంలో బాలంటైన్, చివాస్ రీగల్, ది గ్లెన్‌లివెట్ వంటి బ్రాండ్‌లను అమ్ముతుంది. ఓడ్కా విభాగంలో సంపూర్ణ బ్రాండ్‌ను విక్రయిస్తుంది.ఎకనమిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, భారతదేశ ప్రజలు విస్కీని ఎక్కువగా తాగుతున్నారు. గత ఏడాది దీని విక్రయాలు 11.4 శాతం వృద్ధి చెందాయి, భారత్‌లోని మొత్తం మద్యం విక్రయాల్లో మూడింట రెండొంతుల అమ్మకాలు దీనివే. అదే సమయంలో, మొత్తం అమ్మకాల్లో 21 శాతం బ్రాందీ, 12 శాతం రమ్ బాటిల్స్ ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఓడ్కా, జిన్ అమ్మకాలు అత్యంత భారీ వృద్ధిని సాధించాయి. వాటి అమ్మకాలు వరుసగా 29 శాతం, 61 శాతం పెరిగాయి.

# దుమ్ము రేపిన సౌత్ సెంట్రల్ రైల్వే

**హైదరాబాద్:**

దక్షిణ మధ్య రైల్వే 2023–24 కొత్త ఆర్థిక సంవత్సరాన్ని జోన్ పటిష్టమైన ప్రణాళికతో ప్రారంభించింది, ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఏప్రిల్ నెలలో ప్రయాణికులు మరియు సరుకు రవాణా విభాగాలలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. జోన్ ప్రయాణీకుల ద్వారా రూ. 465.38 కోట్లు ఏప్రిల్ 2023లో ఆర్జించింది , ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఏప్రిల్ నెలతో పోల్చితే ఇదే అత్యధిక ఆదాయం. అలాగే ఆర్థిక సంవత్సరంలోనైనా ఇది రెండవ ఉత్తమ నెలవారీ ఆదాయం.ఏప్రిల్ 2022 లో 17.23 మిలియన్లతో పోలిస్తే 2023 ఏప్రిల్లో 21.90 మిలియన్ల ప్రయాణీకుల రవాణా సంఖ్య లో వృద్ధి కనబర్చింది . ఇది 27.10% వృద్ధిని నమోదు చేసింది. సాధారణ రైళ్లే కాకుండా, ప్రయాణికుల నుండి వేసవి డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని జోన్ ఈ కాలంలో అదనపు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. ఏప్రిల్, 2023లో ప్రయాణీకుల రద్దీని తీర్చడానికి 65 ప్రత్యేక రైళ్లు 464 ట్రిప్పులు నడపబడ్డాయి. ఇది అదనంగా 3.39 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేయడంలో సహాయపడింది, దీనిద్వారా ఏప్రిల్ 2023లో రూ 26.60 కోట్ల ఆదాయం సమకూరింది.సరుకు రవాణా విభాగంలో జోన్, ఏప్రిల్ 2023లో 11.298 ఓల సరుకు రవాణాను నమోదు చేసింది, ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఏప్రిల్లో సాధించిన అత్యుత్తమ సరుకు రవాణా లోడింగ్. ఇది గత సంవత్సరం నమోదైన సంబంధిత లోడింగ్ కంటే దాదాపు 7.5% అధికం . అదే సమయంలో, సరుకు రవాణా ఆదాయం ఈ ఏడాదిలో 18% వృద్ధి చెంది రూ. ఏప్రిల్ 2023లో రూ. 1,105.79 కోట్లు కాగా గత సంవత్సరం ఏప్రిల్ 2022లో రూ . 937.21 కోట్ల ఆదాయం వచ్చింది. జోన్ పరిధిలో మొత్తం సరుకు రవాణా విభాగం లో బొగ్గు 13% వృద్ధిని నమోదు చేయడం ద్వారా మరియు 5.98 ఓల లోడింగ్ వృద్ధిని కొనసాగించింది. దక్షిణ మధ్య రైల్వే యొక్క మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు: సిమెంట్ (2.95 ఓలు), ఆహార ధాన్యాలు (0.52 ఓబ), ఎరువులు (0.547 ఓబ) మరియు ఇనుప ఖనిజం (0.278 ఓబ) మొదలైనవి. జోన్ కొత్త ట్రాఫిక్ స్ట్రీమ్లను ప్రారంభించడం ద్వారా తన సరుకు రవాణాను మరింత విస్తృతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఉన్న వస్తువుల రవాణాను బలోపేతం చేస్తుంది. సకాలంలో వ్యాగన్ల సరఫరాతో పాటు సరైన చర్యలు చేపట్టడం వలన ప్రతిరోజు సగటున 5,732 వ్యాగన్లు సరుకు రవాణా వినియోగదారులకు సరఫరా చేయబడ ుతున్నాయి. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఈ అత్యుత్తమ విజయాన్ని సాధించినందుకు ఆపరేటింగ్ మరియు కమర్షియల్ టీమ్లను ఆయన అభినందించారు. ఈ రకమైన విజయాలు సిబ్బందిలో మనోధైర్యాన్ని పెంచుతాయని మరియు మిగిలిన ఆర్థిక సంవత్సరంలో నిబద్ధతను ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడతాయని ఆయన అన్నారు. ఇదే పంథా ను కొనసాగించాలని, ప్రయాణికులు మరియు సరుకు రవాణా వినియోగదారుల డిమాండ్ను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్ డివిజన్లకు సూచించారు.

# ముగిసిన కర్ణాటక ఎన్నికలు-ఇక తెలంగాణపైనే దృష్టి

**హైదరాబాద్:**

కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూంటే తెలంగాణలో హడావుడి కనిపిస్తోంది.ఎందుకంటే అక్కడ వచ్చే ఫలితం తెలంగాణలో ప్రభావం చూపిస్తుందన్న అంచనాలు కనిపిస్తు న్నాయి. ఇదే ఫార్ములాను వర్కవుట్ చేస్తే.. రేపు తెలంగాణలో ఎన్నికలు జరిగేటప్పుడు .. ఏపీలోనూ ఇలాంటి పరిస్థితి కనిపించబోతోంది. తెలంగాణలో ఎవరు గెలిస్తే..దాన్ని బట్టి రాజకీయం మారుతుందనే అంచనాలు ప్రారంభమ వడమే దీనికికారణం. పొరుగు రా ష్ట్రం కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్, బీజేపీ భారీ ఆశలు పెట్టుకున్నా యి. ఈ ఎన్నికల్లో గెలిచి మరోసారి కర్ణాటకలో ప్రభుత్వాన్ని ఏర్పా టు–చేస్తామన్న ధీమాను బీజేపీ నమ్మకంతో ఉంది. తెలంగాణలో పాగావేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బీజేపీకి కర్ణాటకలో విజయం కీలకం. కర్ణాటక అసెంబ్లీ ఎన్ని కల్లో సత్తా చాటితే ఆ ప్రభావం తెలంగాణపై పడు తుందని.. తద్వారా పార్టీలో చేరికలు వేగవంతం అవు తాయని ఆ పార్టీ నమ్ముతోంది. కర్ణాటకలో కాం గ్రెస్ విజయం సాధిస్తే తెలంగాణలోనూ పాగా వేస్తా మని ఆ పార్టీ తెలంగాణ చీఫ్ రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కర్ణాటక లోని 50కి పైగా అసెంబ్లీ నియోజక వర్గాల్లో తెలుగు వారి ప్రాబల్యం గణనీయంగా ఉంటు–ందని, ఈ నియో జక వర్గాల్లో ప్రజలు ఎటువైపు మొగ్గు చూపి తే అక్కడ ఆ పార్టీల అభ్యర్థులు విజయం సాధిస్తారని అంచనా వేస్తున్నాయి. ఇదే విషయాన్ని రాజకీయ పండితులు విశ్లేషించి చెబుతున్నారు. కర్ణాటకలో బీజేపీ గెలిస్తే కాంగ్రెస్ బలహీనపడుతుందని కాషాయ నేతలు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల్లోనూ పార్టీపై విశ్వాసం సన్నగిల్లుతోందని బీజేపీ భావిస్తోంది. అదే సమయంలో బీజేపీలోకి చేరికలు ఉంటాయని అంచనాలు వేసుకుంటు న్నాయి. ప్రజల్లో తమ పార్టీకి సానుకూల వాతావరణం ఏర్పడు తుందని, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందనే ప్రణా ళికల్లో కాషాయ నేతలు ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఆ పార్టీ లో ఉత్సాహం పెరుగుతుంది. , ఆ ప్రభావం బీజేపీపై పడుతుంది. బీజేపీలో చేరికలు తగ్గిపోతాయి. కాంగ్రెస్‌లో ఉత్సాహం పెరుగుతుంది. కర్ణాటక తరువాత ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉంది. అక్కడ గెలిచి ఇక్కడ ఊపు తీసుకురావాలని కాంగ్రెస్, కమలం పెద్దలు ఆలోచనతో ఉన్నట్టు పార్టీ వర్గాలు అంచనాలు వేసుకుంటున్నాయి. కర్ణాటకలో ఏ ప్రభుత్వం ఏర్పడితే.. తెలంగాణలో వారికి అడ్వాంటేజ్ ఉండవచ్చు. ఇదే తరహా వాతావరణం ఐదు నెలల్లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపైనా పడనుంది. ఎందుకంటే తెలంగాణలో ఏర్పడే ప్రభుత్వం.. ఖచ్చితంగా ఏపీ ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందని నమ్ముతున్నారు. గతంలో జరిగింది. ఏపీ కంటే ఐదు నెలలు ముందుగానే తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. గతంలో ముందుగానే బీఆర్ఎస్ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి వచ్చింది. ఏపీలో వైసీపీ కి అన్ని విధాలుగా సహకారం అందించింది. ఆ విషయం బహిరంగరహస్యమే. మరోసారి కూడా ఏపీలో వైసీపీ రావాలని బీఆర్ఎస్ కోరుకుంటుంది. మూడో సారి తెలంగాణలో కేసీఆర్ విజయం సాధిస్తే..ఏపీలో వైసీపీకి మేలు జరుగుతుందని అనుకోవచ్చు. కానీ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే.. మాత్రం జగన్ కు గడ్డు పరిస్థితులు ఎదురు కావొచ్చని అంచనా వేస్తున్నారు. అందుకే తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని వైసీపీ సహకారం అందించే అవకాశం ఉందని చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పరిమితం కావడం లేదు. సరిహద్దు రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికల్లోనూ ప్రభావం చూపిస్తున్నాయి. అందుకే ఎన్నికలు ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా మారుతూనే ఉన్నాయి.

## ఘనంగా హనుమాన్ శోభాయత్ర

మదనపల్లె

హిందువులు అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే భవిష్యత్తులో మనుగడ ఉంటుందని ఇస్కాన్ ప్రభోదకులు రాధామనోహర్ దాస్ పేర్కొన్నారు. నేడు మదనపల్లె పట్టణంలోని చౌడేశ్వరీ అమ్మ వారి ఆలయం నుండి హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక సభ్యులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాశ్మీర్ ఫైల్స్, కేరళా ఫైల్స్, మణిపూర్ ఫైల్స్ వంటివి జరగకుండా ప్రతి ఒక హిందువూ ఇప్పటికైనా మేల్కోవాలని హితవు పలికారు. అనంతరం బైక్ ర్యాలీ పట్టణ పురవీధుల మీదుగా సొసైటీ కాలనీలోని రామాలయ కళ్యాణ మండపంకు చేరుకుంది. అక్కడ సభ నిర్వహించారు.

## 'బలగం' సీన్ రిపీట్..

బంధుబలగం అందరూ ఉన్నా ఆదరించే దిక్కులేక ఓ విశ్రాంత ఉద్యోగి ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మానవ సంబంధాలపై ఇటీవల విడుదలైన 'బలగం' సినిమాను తలపించేలా ఉన్న ఈ విషాద ఘటన హైదరాబాద్ నగరంలో మంగళవారం (మే 9) చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..హయత్‌నగర్ మండలం మునగనూరుకు చెందిన మల్లెల మల్లేష్ (63) ఉస్మానియా ఆసుపత్రిలో అటెండర్‌గా పని చేసి ఇటీవల రిటైర్డ్ అయ్యారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సంతానికి పెళ్లిళ్లు అయ్యి మనవలు మనవళ్లు కూడా పుట్టారు. ఐతే కుటుంబ కలహాల నేపథ్యంలో కట్టుకున్న భార్యతోసహా అందరూ ఎవరికి వారు తలో దారిలో వెళ్లిపోయారు. దీంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మల్లేష్ ఆదరించే వారు లేక నాగోల్ డివిజన్ ఆనంద్‌నగర్‌లోని ఓ అద్దె ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం వంట చేసేందుకు వచ్చిన పని మనిషి మల్లేష్ తన బెడ్‌రూం ఉరివేసుకొని ఉండటం చూసి కెవ్వుకెవ్వున అరించింది. ఇరుగుపొరుగు వచ్చి అప్పటికే ఆయన మృతి చెందడాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎల్బీనగర్ ఎస్సై లింగారెడ్డి వివరాలు నమోదు చేసుకుని, కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత లేకపోవడంతో మృతదేహాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు

## బిజేపీ అభ్యర్థిపై పిర్యాదు

**కాకినాడ**

కర్ణాటక ఎన్నికలో చిత్తాపుర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్ధిగా పోటీ చేస్తున్న మణికంఠం రాథోడ్., కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాకినాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. మణికంఠం రాథోడ్ పై చర్యలు తీసుకోవాలంటూ కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో నాయకులు ఫిర్యాదు చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కాకినాడ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దాట్ల గాంధీ రాజు ఆధ్వర్యంలో కర్ణాటక ఎన్నికల్లో చిత్తాపుర్ నియోజకవర్గ బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మణికంఠం రాథోడ్ పై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కు పిర్యాదు చేసారు. ముందుగా కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు పాదయాత్రగా బయలు దేరి.. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని బిజెపి అభ్యర్థి మణికంఠం రాథోడ్ పై కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షులు దాట్ల గాంధీరాజు, నాయకులు మట్టా వెంకట శివప్రసాద్. తాళ్ళూరి రాజులు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, వారి కుటుంబ సభ్యులను । హతమారుస్తానని బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టి. సత్తెప్ప నాయుడు. బత్తిన లలిత, ధనకోటి. కంభం రాజుబాబు, రామ్మోహనరావు, వెంకటరమణ, గోవిందరావు, వజీర్ భాషా, శ్రీనివాసరావు, నరసింహరావు. పరమేష్,చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మగ శిశువు మృతి

**విజయవాడ**

విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో మగ శిశువు మృతి చెందడం వివాదానికి దారి తీసింది. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికి చెందిన గర్భిణి జ్యోతి స్థానిక పీహెచ్ సీలో మంగళవారం చేరింది. అక్కడ సిబ్బంది పట్టించుకోలేదని ఆరోపణ. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళవారం రాత్రి 8 గంటలకు 108లో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. బుధవారం ఉదయం 8:40 గంటలకు శిశువు మృతి చెందాడు. కొండపల్లి పీహెచ్ సీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందినట్లు బంధువులు ఆందోళనకు దిగారు. శిశువు మృతదేహంతో బంధువులు కొండపల్లి పీహెచ్ సీలో ఆందోళన చేసారు.

## ఘనంగా వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ

**తుగ్గలి**

తుగ్గలి మండల పరిధిలోని గల పగిడిరాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని బుధవారం రోజున ఘనంగా ఆవిష్కరించారు. వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ వింగ్ అండ్ జోనల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి హాజరై వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు ఎంత ఖరీదో

**తనిఖీల్లో పట్టుబడిన డబ్బు, మద్యం, డ్రగ్స్.. ఇలా మొత్తం రూ.375 కోట్లు**

**2018 అసెంబ్లీ ఎన్నికలలో 83.93 కోట్లను అధికారులు సీజ్**

**అధికారికంగా ప్రకటించిన భారత ఎన్నికల సంఘం**

**బెంగుళూర్ :**

కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది రాష్ట్రం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ ఎన్నికలపై జోరుగానే చర్చ జరుగుతోంది. కర్ణాటక ఎన్నికలు మాత్రం ఓ విషయాన్ని తాజాగా రుజువు చేశాయి. కర్ణాటక ఎన్నికల సందర్భంగా చేసిన తనిఖీల్లో డబ్బు, మద్యం, డ్రగ్స్.. ఇలా మొత్తం రూ.375 కోట్లు పట్టుబడినట్లు భారత ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. కర్ణాటకలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ఈ విలువ నాలుగున్నర రెట్లు ఎక్కువగా ఉండటం కొసమెరుపు. 2018లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 83.93 కోట్లను అధికారులు సీజ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు రానురానూ కాస్టీగా మారుతున్నాయని కర్ణాటక ఎన్నికల్లో పట్టుబడిన డబ్బు, మద్యం.. ఇతరత్రా తాయిలాల విలువ లెక్కిస్తే ఇట్టే అర్థమైపోతుంది. భారత ఎన్నికల సంఘం మే 9న వెల్లడించిన అధికారిక గణాంకాల ప్రకారం.. కర్ణాటక ఎన్నికల్లో వందల కోట్ల ధన ప్రవాహం సాగిందని స్పష్టమైంది. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఎంత కట్టడి చేసినా అనధికారికంగా అభ్యర్థులు డబ్బును విచ్చలవిడిగా పంచిపెట్టారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా చేసిన తనిఖీల్లో డబ్బు, మద్యం, డ్రగ్స్.. ఇలా మొత్తం రూ.375 కోట్లు పట్టుబడినట్లు భారత ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. కర్ణాటకలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే ఈ విలువ నాలుగున్నర రెట్లు ఎక్కువగా ఉండటం కొసమెరుపు. 2018లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 83.93 కోట్లను అధికారులు సీజ్ చేశారు. ఈసారి.. కాస్తంత ఎక్కువ నిఘా పెట్టగా రూ.375 కోట్లు పట్టుబడటం గమనార్హం.

# త్వరలో రాజకీయ నిర్ణయం

**జగ్గంపేట**

కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కిర్లంపూడి తన నివాసంలో బుధవారం లేఖ విడుదల చేశారు. దానిలో సత్యమే గెలిచిందని, త్వరలో తన రాజకీయ భవితవ్యాన్ని ప్రకటిస్తానన్నారు. తుని బహిరంగ సభ తర్వాత రోజు 2016 వ సంవత్సరం ఫిబ్రవరి 2 వ తేదీన నా నివాసం చుట్టూ 6 వేల మంది పోలీసులు చుట్టుముట్టారని, నన్ను అభిమానించే వ్యక్తులు తీహార్ జైలుకు తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ రెడీగా పెట్టారు, బెయిల్ తెచ్చుకోండి, లేదా అండర్ గ్రౌండ్ కి వెళ్ళమని సలహాలు ఇచ్చారు. అదే చేసి ఉంటే కులంతో పాటు ఉద్యమం కూడా చులకనయ్యే ప్రమాదం ఉండేది. అప్పటి డిజిపికి కూడా ఉత్తరం ద్వారా సభకు వచ్చిన వారిని బాధ పెట్టకండి, సమస్త కేసులు నామీద పెట్టుకోండి అని లేఖలో ప్రస్తావించాను. ఉద్యమాల్లో గానీ, రాజకీయాల్లో గానీ డబ్బు సంపాదించాలనే ఆలోచన ఎప్పుడూ రాలేదన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు పాడుచేయమని ఎప్పుడూ సలహాలు ఇవ్వలేదు. మాజాతి రిజర్వేషన్ జోకర్ కార్డు లా అయినందుకు బాధపడుతున్నానన్నారు. నా రాజకీయ నిర్ణయం త్వరలో ప్రకటిస్తాను. ప్రజలలో మార్పు రావాల్సిన అవసరం చాలా ఉంది.

మార్పు వస్తేనే రాజకీయాల్లో ఉన్నవారు తప్పకుండా మారి తీరుతారు. రాజకీయ నాయకులను ప్రజలు కోరుకోవలసింది ఒక్కటే. మాకు సారా, డబ్బు వద్దండి . పేదవారి కోసం చేసే ఉద్యమాలు వారి చిరునవ్వే నాకు ఆక్సిజన్, ఊపిరి. అన్ని పనులతో పాటు పండుగలు తల్లి దండ్రుల కార్యక్రమాలు ఆర్థిక బాధలు ప్రక్కన పెట్టింది న్యాయస్థానం కు గౌరవం ఇవ్వడం కోసమే అని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు.

## విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభినందనలు

**కాకినాడ**

ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులకు కాకినాడ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా.. ఆర్‌జేడీ జి.నాగమణి, విద్యా శాఖ అధికారులతో కలిసి.. 600లకు 575 పైబడి మార్కులు సాధించిన 31 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతుల ప్ధదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయ బృందాలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేస్తున్థట్లు తెలిపారు. పేదరికం నుంచి బయటపడడానికి, ప్రస్తుత సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కేవలం చదువు ఒకటే మార్గం అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కుటుంబం, పాఠశాల పరిసరాలు పిల్లలపై అధిక ప్రభావాన్ని చూపిస్తాయనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మన బడి నాడు నేడు కింద జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి చాలామంది విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు శాతం మార్కులు పొందడం అభినందనీయం అని కలెక్టరు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ మంచిగా కెరియర్ ప్లాన్ చేసుకుని మంచి కళాశాలలో ఇష్టమైన సబ్జెక్టులను అభ్యసించాలన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తు తరగతుల్లోనూ కొనసాగించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## బహిరంగ సభలో తిట్టుకున్న ఎమ్మెల్యేలు

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఏకంగా ఎమ్మెల్యేలు ఇద్దరు బహిరంగంగా తిట్టుకోవడం సంచలనంగా మారింది. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య మధ్య ఘర్షణపూరిత వాతావరణం నెలకొంది. దమ్ముగూడెంలోని లక్ష్మీనగరంలో ఎమ్మెల్యేల మధ్య చెలరేగిన వివాదం తీవ్ర దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య మధ్య మంత్రి సమక్షంలోనే మాటల తూటాలు పేలాయి. తునికి ఆకుల సేకరణ చెక్కుల పంపిణీ సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. బహిరంగ సభలో పాల్గొన్న రేగా కాంతారావు ప్రభుత్వం చేస్తున్న పథకాలు వివరించారు. ఈ క్రమంలోనే పథకాలను ప్రవేశపెట్టిన కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. దాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం వీరయ్య అడ్డుకున్నారు. దీంతో వివాదం మొదలైంది. అలా ఆ వివాదం తీవ్ర స్థాయికి చేరింది. ఒకరినొకరు వ్యక్తిగతంగా దూషించుకునే స్థితికి వెళ్లింది. ఈ వివాదం నడుస్తుండగానే అక్కడే కూర్చొని ఉన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లేచి పక్కకు వెళ్లిపోయారు. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకొని ఇద్దర్నీ విడిపించారు. ఈ గొడవ జరుగుతున్న టైంలోనే ఇరు నాయకుల అభిమానులు కూడా పెద్ద పెద్దగా వ్యతిరేక అనుకూల నినాదాలు చేశారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ఆర్యవైశ్యుల సంక్షేమం

**నెల్లూరు**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ఆర్యవైశ్యుల సంక్షేమం జరుగుతోందని నడా చైర్మన్ ముక్కాలా ద్వారకానాథ్ పేర్కొన్నారు నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవులతోపాటు ప్రభుత్వపరంగా ఆర్యవైశ్య సంఘీయులకు పెద్దపీట వేసిందన్నారు. అనేకమందికి రాష్ట్రస్థాయిలో ముఖ్యమైన పదవులు కేటాయించిందని అందులో భాగంగానే తనకు కూడా నుడా చైర్మన్ పదవి వచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్యవైశ్యులకు అభివృద్ధికి వారి సంక్షేమం కోసం చేసిన కృషి ఎనలేనిదన్నారు. మాచర్లలో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్యులను ఉద్దేశించి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వైసీపీని ఉద్దేశించి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆర్యవైశ్యులకు ఎటువంటి మేలు చేయని తెలుగుదేశం పార్టీ నేడు ఆర్యవైశ్యుల్లో చీలిక తీసుకురావాలని కుట్ర చేస్తున్నారని ఇలాంటివి సాగవన్నారు. ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులుగా ఉన్న డీజే భరత్ వాస్తవాలను గమనించుకోవాలని హితవు పలికారు. వారి తండ్రి ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షులుగా ఉన్నప్పుడే మహాసభకు సంబంధించిన నిధులన్నీ ఖాళీ చేశారన్నా విషయాన్ని గుర్తు చేశారు. జీఎస్టీ విషయంలో నారా లోకేష్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు జీఎస్టీ కేంద్ర పరిధిలో ఉంటుందని రాష్ట్ర పరిధిలో ఉన్నట్లు ఆయన వ్యాఖ్యానాలు చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నేతలు శిలా సురేష్, కోటా సూరి, గాదంశెట్టి గోపాల్ సరాబు సుబ్రహ్మణ్యం, జ్యోతి ప్రసాద్, పాదర్తి బాలాజీ, పద్మప్రియ, సుప్రియ, పద్మజ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# జన్మ భూమి రుణం తీర్చుకోవాలి

**ఉదయగిరి**

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజక వర్గం ఎన్నారై ఎన్నో ఉన్నత చదువులు చదువుకుని ఎంత ఉన్న స్థాయికి చేరుకొని అమెరికాలో స్థిరపడ్డప్పటికీ తనకు జన్మనిచ్చిన జన్మభూమికి ఏదో ఒకటి చేయాలని తప్ప నా సంకల్పంతో ఓ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అ ట్రస్ట్ తో అనేక కార్యక్రమాలు చేపట్టి ఇటీవల కాలంలో ఎక్కడ చూసినా ఏ నోటు విన్న వినిపించే పేరు కనిపించే ఫోటో ఒక్కటే కాకర్ల సురేష్ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి నేనున్నానని భరోసానిస్తూ నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తే నియోజకవర్గ ప్రజలు మండల పొందుతున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేష్ బాబు నేడు తమ స్వగ్రామం అయినటువంటి వరికుంటపాడు మండలంలోని యర్రంరెడ్డి పల్లిలో ఆరోగ్య సంజీవని రథం నీ కాకర్ల చారిట్ర బుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు టెంకాయలు కొట్టారు.

ఈ సందర్భంగా కాకర్ల ట్రస్ట్ అధినేత సురేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గంలో మరెన్నో సేవా కార్యక్రమాల్లో చేస్తానని తెలిపారు రానున్న 2024 ఎలక్షన్లో టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని భారీ మెజార్టీతో గెలిపిస్తానని తెలిపారు. అలాగే ఈ సంజీవని రథం ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు వెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు... అత్యవసమైన ఆపరేషన్ అవసరం అయిన వారికి డాక్టర్ల సూచన మేరకు నెల్లూరులోని ప్రముఖ హాస్పిటల్ లల్లో ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు

# రైతు బంధుకు ఐదేళ్లు

**వనపర్తి**

రైతుబంధు పథకం ప్రారంభించి నేటితో ఐదేళ్లు పూర్తయిన సంధర్భంగా వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతులతో కేక్ కట్ చేయించారు. రైతుల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్కి ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ రైతుబంధుకు ఐదేళ్లు అయ్యాయి. వర్ధిల్లాలి వెయ్యేళ్లు. రైతును గుర్తించిన ఏకైక నాయకుడు కేసీఆర్. ఎకరాకు ఏడాదికి 10 వేల చొప్పున ఇప్పటి వరకు 10 విడతలలో రూ.65 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలలో జమ అయ్యాయి. ఈ యాసంగిలో 63.97 లక్షల మంది రైతులకు 144.35 లక్షల ఎకరాలకు 7217.54 కోట్ల సాయం అందింది. ఐక్యరాజ్య సమితి సంస్థ ప్రపంచ ఆహార సంస్థ (ఈయా) 2018 - 19లో ప్రపంచంలో రైతులకు ఉపయోగపడే మేటి 20 పథకాలలో రైతుబంధు, రైతుభీమాను గుర్తించడం దీనికి నిదర్శనం. ఏటా రూ.10,500 కోట్ల రూపాయలతో వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరంటు ఇస్తున్నాం. రూ.32,700 కోట్లతో విద్యుత్ మౌళిక సదుపాయాల కల్పన జరిగింది. ఇప్పటి వరకు రూ.17,351.17 కోట్ల రుణమాఫీ అయింది. రైతు బీమా పథకం కింద ఇప్పటి వరకు 99,297 రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4964.85 కోట్ల బీమా పరిహారం అందింది. రూ.5349 కోట్లతో మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్దరణ , రూ.572 కోట్లతో 2601 రైతువేదికల నిర్మాణం, లక్ష 21 వేల కోట్లతో 671.22 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ, రూ.10,719 కోట్లతో ఇతర పంటల సేకరణ, రూ.1.59 లక్షల కోట్లతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. దేశంలో వ్యవసాయ రంగానికి ఇంత పెద్దఎత్తున చేదోడు, వాదోడుగా నిలిచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఈ పథకాల మూలంగా సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరా సాగు చేయడమే కాకుండా పెద్ద ఎత్తున వ్యవసాయ ఉత్పత్తులు వస్తున్నాయి

ఒకప్పుడు దీనంగా ఉన్న రైతన్న నేడు ఎవ్వరికీ బెదరకుండా గుండె ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాడు. కష్టం చేసుకునే రైతు ఎంత కరంటు వాడినా, ఎంత భూమి సాగుచేసిన అడిగేవారు లేరు. తెలంగాణ వ్యవసాయ పథకాల మూలంగా వచ్చిన మార్పేంటి ? సమాజానికి జరిగిన మేలేంటి ? అని మహారాష్ట్ర నుండి వచ్చిన బృందం అధ్యయనం చేస్తున్నది. తెలంగాణ వ్యవసాయ అనుకూల విధానాల మూలంగా ఇక్కడి సమాజంలో శాంతి నెలకొన్నది. ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్న గొప్పగా బతికినప్పుడే సమాజం బాగుంటుందన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష. వ్యవసాయరంగం పట్ల కేంద్రం తిరోగమన విధానంలో ముందుకుసాగుతుంటే తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో పురోగమన విధానంలో ముందుకుపోతున్నదని అన్నారు.

# రెండు రోజుల్లో పెళ్లి అంతలోనే ఘోరం

**వరంగల్**

పెళ్లింట విషాదం చోటు చేసుకుంది. రెండు రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కబోతున్న వరున్ని రోడ్డు ప్రమాదం మింగేసింది. వరంగల్ నగరంలోని రామన్నపేటకు చెందిన దేవరకొండ సాగర్ కు ఈ నెల 12 న వివాహం జరగనుంది. సాగర్ వివాహం కోసం కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. సంతోషంగా పెళ్లి తంతు ముగుస్తుందనుకున్న సాగర్ కుటుంబ సభ్యులు పిడుగు లాంటి వార్త వినాల్సి వచ్చింది. నిన్న రాత్రి నగరంలోని నిర్మల మాల్ వద్ద బైక్



పై రోడ్డు క్రాస్ చేస్తుండగా, అతి వేగంగా వచ్చిన మరో బైక్ సాగర్ ను బలంగా ఢీకొట్టింది. తీవ్ర రక్తస్రావంతో సాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంతోషంతో కళకళలాడాల్సిన ఇల్లు సాగర్ మృతితో దుఖ సాగరంలో మునిగింది. పెళ్ళింట విషాదం నెలకొనడంతో రామన్నపేట కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 'హరోం హర' ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల



సుధీర్ బాబు పాన్ ఇండియాచిత్రం 'హరోం హర' సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్ సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. 'ది రివోల్ట్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. రేపు సుధీర్ బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విశేష్ తెలియజేస్తూ మేకర్స్- ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.రేడియోలో వాతావరణ రిపోర్ట్ తో వీడియో ప్రారంభమవుతుంది. కొంతమంది వ్యక్తులు తమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు. అతని ముఖం కనిపించనప్పటికీ సుధీర్ బాబు కుర్చీలో కూర్చుని చేతిలో తుపాకీ పట్టుకుని కనిపిస్తారు. చివరగా అతని తుపాకీ నుండి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదలౌతుంది. "అందరు పవర్ కోసం గన్ పట్టుకుంటారు... కానీ ఇది యాడాడో తిరిగి నన్ను పట్టుకుంది... ఇది నాకేమో సెప్తావుంది..." అని సుధీర్ బాబు కుప్పం యాసలో అదరగొట్టాడు. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది. సుధీర్ బాబు సినిమా కోసం పూర్తిగా మేక్ఓవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్ తో నిండివుంది. సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. హరోం హర కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు .అరవింద్ విశ్వనాథన్ సినిమా సినిమా టోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్స్ గ్లింప్స్ లో అద్భుతంగా కనిపించాయి. చైతన్ భరద్వాజ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎలివేషన్స్ ఇస్తుంది.తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా పాన్-ఇండియా విడుదల కానుంది










Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950